బాల్యంలో
బట్టలు, శరీరం మురికి
మనసు, ప్రేమ స్వచ్ఛం
పెద్దయ్యాక
బట్టలు, శరీరం స్వచ్ఛం
మనసు, ప్రేమ అంతా
మురికిమయం

TGTEL/25/A1132

మానవాళికి

# జనంవార్త

ప్రతి అక్షరం.. జనం కోసం..


'జనంవార్త'
మీ వ్యాపార, ఉద్యోగ,
రాజకీయ, వివాహా,
జన్మదిన తదితర ప్రకటనల
కోసం సంప్రదించండి...
సెల్ : 8522 055 889

మేడ్చల్ | సంపుటి : 1 | సంచిక : 351 | శుక్రవారం , జూన్ 19, 2026 | పేజీలు - 8 | వెల: 2 /- | ఎడిటర్ : దూసరి రవీందర్ గౌడ్

## ఆధార్ కార్డు ఐడెంటిటీకి మాత్రమే పరిమితం చేయాలి



- పౌరసత్వం, నివాస ధృవీకరణ తదితరాలకు వాడరాదు
- పిటిషన్‌పై సుప్రీం విచారణ

**న్యూఢిల్లీ,జూన్ 18 :** ఆధార్ కార్డు వినియోగంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీచేసింది ఆధార్ కార్డులను పౌరసత్వం, నివాసం, అడ్రస్ ధృవీకరణకు ప్రూఫ్ గా వాడుతున్నారని, ఇది కేవలం ఐడెంటిటీ వెరిఫికేషన్‌కు మాత్రమే పరిమితం చేయాలని దాఖలైన పిటిషన్ ను విచారణకు చేపట్టిన సుప్రీంకోర్టు.. కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు వెంటను స్పందించాలని సుప్రీంకోర్టు కోరింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ వి.మో హనలతో కూడిన ధర్మాసం, న్యాయవాది అశ్వినీ కుమార్ ఉపాధ్యాయ్ పిటిషన్‌ను మిగతా2లో...

## హైదరాబాద్‌లో జనసేన కార్యాలయం

- నేడు ప్రారంభించనున్న పవన్ కళ్యాణ్




**హైదరాబాద్,జూన్ 18 :** నగరంలో జనసేన తెలంగాణ పార్టీ కార్యాలయాన్ని ఆ పార్టీ అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రారంభించనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 12.00 గంటలకు మల్కం చెరువు సమీపంలోని పార్టీ నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభి స్తారు. ఈ నూతన కార్యాలయంతో తెలంగాణలో పార్టీ విస్తరణ కు పవన్ కల్యాణ్ శ్రీకారం చుట్టనున్నారని మిగతా2లో...



## వానాకాలం సాగుకు రైతులకు అండగా ప్రభుత్వం

- 30న రైతు భరోసా నిధులు విడుదల
- మధిర వేదికగా సిఎం రేవంత్ చేతుల మీదుగా అందచేత
- ఏడు రకాల సన్నాలకు బోనస్ ఇవ్వాలని నిర్ణయం
- కొనుగోళ్లలో కేంద్రం తీరుపై ఆగ్రహం
- కేబినేట్ భేటీలో పలు అంశాలపై చర్చ
- వివరాలు వెల్లడించిన మంత్రి ఉత్తమ్ కుమార్

**హైదరాబాద్,జూన్ 18 :** ఈనెల 30వ తేదీన రైతు భరోసా నిధులు విడుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. గురువారం సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశమైంది. ఈ సమావేశంలో ఈ మేరకు కేబినెట్ నిర్ణయం తీసుకుంది. వరుసగా తొమ్మిది రోజుల పాటు రైతుల ఖాతాల్లో ప్రభుత్వం ఈ నిధులను జమ చేయనుంది. 30న ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మధిరలో నిర్వహించే సభలో సీఎం రేవంత్ రెడ్డి మిగతా2లో...

# ప్రభుత్వ భూముల కబ్జా నిరోధానికే హైడ్రా

● పేదల జోలికి వెళ్లకుండా..కబ్జాదారుల భరతం పడుతోంది ● హైదరాబాద్ కాలుష్యం నివారించేందుకే వనమహోత్సవం ● ఎవరు అడ్డుపడ్డా మూసీ ప్రక్షాళన కొనసాగుతుంది ● మూసీ మురికి కన్నా కల్వకుంట్ల విషం ప్రమాదం ● గుర్రంగూడ ఎకో పార్క్‌లో వనమహోత్సవం ● మొక్కను నాటి ప్రసంగించిన సిఎం రేవంత్ రెడ్డి



**రంగారెడ్డి,జూన్ 18 :** ఎవరైనా ప్రభుత్వ భూములను కబ్జా చేయాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. కబ్జాలతో ప్రజలకు సమస్యలు రాకూడదనే హైడ్రా తీసుకువచ్చామని ప్రస్తావించారు. హైడ్రాను ఒక భూతంలా కొందరు చూపెడుతు న్నారని ధ్వజమెత్తారు. హైడ్రా పేదల జోలికి వెళ్లదని.. కబ్జాదారుల భరతం పడుతుందని స్పష్టం చేశారు. గుర్రంగూడ ఎకో పార్క్‌ను కబ్జా చేయాలని కొంతమంది చూశారని ఆరోపించారు. వనస్థలిపురంలో దేవుడి భూములనూ కూడా కబ్జా పెట్టారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం గుర్రంగూడ ఎకో పార్క్‌లో వన మహోత్సవం కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. హరితనిధి ద్వారా నాగలింగం మొక్కను ముఖ్యమంత్రి నాటారు. రోబోటిక్ ఏనుగును ఆవిష్కరించారు. ఈ క్రమంలో గుర్రంగూడ ఎకో పార్క్ నమూనాను అటవీ అధికారులు.. సీఎంకి వివరించారు. ఎకో పార్క్‌లో రూ.35.50 కోట్లతో మిగతా2లో...

## పవన్ కళ్యాణ్‌పై ఎందుకు కేసు పెట్టలేదు

- కెటిఆర్ సిరిసిల్లకు విజిటింగ్ టూరిస్ట్
- టిఆర్‌ఎస్ అధ్యక్షురాలు కవిత విమర్శలు


2లో

## మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- ఉర్దూ అకాడమీ గోల్డెన్ జూబ్లీ వేడుకల సందర్భంగా ముషాయిరా
- వేగంగా రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణం
- డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి



**హైదరాబాద్,జూన్ 18:** రాష్ట్రంలోని మైనార్టీల సామాజిక, ఆర్థిక, విద్యా భివృద్ధికి తమ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంద ని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇందుకోసం బడ్జె ట్‌లో భారీగా నిధుల ను కేటాయించామని, వాటికి సంబంధించిన అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన వేగవంతం చేస్తున్నామని ఆయన వెల్లడించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో మిగతా2లో...

## ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త

- 11శాతం ఫిట్‌మెంట్ అమలుకు నిర్ణయం
- జులై 1 నుంచే అమలు చేస్తామన్న మంత్రి పొన్నం



**హైదరాబాద్,జూన్ 18 :** తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శుభవార్త చెప్పారు. ఆర్టీసీ సమ్మెలో ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగులకు జులై 1 నుంచి 11 శాతం ఫిట్‌మెంట్ అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆర్టీసీ గుర్తింపు సంఘాల ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ఆదేశాలు జారీ చేశారు. గురువారం టీజీఎస్‌ఆర్టీసీ ఉన్నతాధికారులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మిగతా2లో...

## నెత్తురోడిన రాష్ట్ర రహదారులు

● వేర్వేరు ప్రమాదాల్లో 8మంది మృతి ● మేడ్చెల్ వద్ద ప్రమాదంలో ముగ్గురు మృతి ● వరంగల్ రహదారి ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం



**హైదరాబాద్,జూన్ 18 :** రాష్ట్రంలోని రహదారులు నెత్తురోడాయి. వేర్వేరు చోట్ల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఎనిమిది మంది మృతి చెందారు. హైదరాబాద్ - వరంగల్ జాతీయ రహదారిపై మినీ ట్రక్కును లారీ ఢీ కొట్టిన ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇద్దరు మృతి చెందారు. ఎస్సై బండి శ్రవణ్ మిగతా2లో...



## రామగుండం ఎరువులు మనకే కేటాయించాలి

- కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ఢిల్లీ వెళతాం
- ఒక్క మొక్కజొన్న గింజకూడా కొనని కేంద్రం
- రైతుబీమా పథకం కింద ఎల్ఐసికి బీమా మొత్తం చెల్లింపు
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి

**హైదరాబాద్,జూన్ 18 :** రామగుండం ఎరువులు పొందేలా కేంద్ర ప్రభుత్వంపై ఉద్యమిస్తామని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. ప్రతి నెల రెండు లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఇస్తామని అన్నారని.. కానీ హామీ ఇచ్చిన మేరకు కేంద్రం యూరియా సరఫరా ఎందుకు చేయట్లేదని ప్రశ్నించారు. గురువారం సచివాలయంలో మీడియాతో మంత్రి తుమ్మల మాట్లాడారు. ఢిల్లీకి వెళ్లి సరిపడా యూరియా మిగతా2లో...

## కొత్త డార్క్ వెబ్‌గా టెలిగ్రామ్ యాప్

● నేరగాళ్లకు అడ్డాగా మారిన మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ ● కేంద్రప్రభుత్వం సంచలన ఆరోపణలు ● ఢిల్లీ హైకోర్టుకు నివేదిక సమర్పణ




**న్యూఢిల్లీ,జూన్ 18 :** మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ టెలిగ్రామ్‌పై కేంద్రం సంచలన ఆరోపణలు చేసింది. ఈ యాప్‌ను 'కొత్త డార్క్ వెబ్'గా పేర్కొన్న కేంద్రం.. ఇది నేరగాళ్లకు అడ్డగా మారిందని ఆరోపించింది. సైబర్ నేరగాళ్లు, అతివాదులు, డ్రగ్ ముఠా సభ్యులు చట్టం నుంచి తప్పించుకునేందుకు ఈ యాప్ ను ఎక్కువగా వినియోగిస్తున్నారని దుయ్యబట్టింది. ఈ మేరకు ఢిల్లీ హైకోర్టుకు అఫిడవిట్ సమర్పించింది. నీట్ రీఎగ్జామ్ నేపథ్యంలో దేశంలో టెలిగ్రామ్ వినియోగంపై కేంద్రం ఇటీవల తాత్కాలిక నిషేధం విధించిన సంగతి తెలిసిందే. దీన్ని సవాల్ చేస్తూ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయిం చింది. ఈ కేసు విచారణలో భాగంగా కేంద్రం గురువారం అఫిడవిట్ దాఖలు చేసింది. నీట్ యూజీ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారం దేశవ్యాప్తంగా దుమారం లేపిన నేపథ్యంలో.. జూన్ 21న రీటెస్ట్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అయితే, ఈ పరీక్షకు మిగతా2లో...

# ప్రభుత్వ భూముల కబ్జా నిరోధానికే హైడ్రా

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గుర్రంగూడ రిజర్వ్ ఫారెస్ట్‌లో రూ.17.84 కోట్లతో అభివృద్ధి పనులని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. 2018లో కొందరి కుట్ర వల్ల కొడంగల్‌లో ఓడిపోయానని చెప్పుకొచ్చారు. ఇక తాను ఏమీ చేయలేనని కొందరు భావించారని అన్నారు. మల్కాజ్‌గిరి ప్రజలు తనను ఎంపీగా గెలిపించారని తెలిపారు. ప్రశ్నించే గొంతు ఉండాలని నాడు ఎంపీగా తనను గెలిపించారని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. తనను ఓడించాలని కొందరు ఎన్నో కుట్రలు పన్నారని ధ్వజమెత్తారు. ఇక్కడి ప్రజల అభిమానమే తనను ముఖ్యమంత్రిగా నిలబెట్టిందని వివరించారు. ఎల్బీనగర్ ప్రజలు తనకు 30 వేలకుపైగా ఓట్ల మెజారిటీ ఇచ్చారని అన్నారు. తన సొంతూరు కొండారెడ్డిపల్లి లాంటిదే తనకు ఎల్బీనగర్ అని అభివర్ణించారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఎల్బీనగర్ అభివృద్ధిని పట్టించుకోలేదని మండిపడ్డారు. సీఎంగా ఎల్బీనగర్ సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని మాటిచ్చారు. రంగారెడ్డి జిల్లాకు అన్నివిధాలా అండగా నిలుస్తున్నామని స్పష్టం చేశారు. కోహెడలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మించామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కాలుష్య కోరల్లో చిక్కుకుని ఢిల్లీ ప్రజలు బాధపడుతున్నారని సీఎం వ్యాఖ్యానించారు. మన హైదరాబాద్‌కు అలాంటి పరిస్థితి రావొద్దనే మొక్కల పెంపకాన్ని ప్రోత్సాహిస్తున్నామని వివరించారు. మూసీ పునరుజ్జీవం చేస్తామంటే కొందరు అడ్డుపడుతున్నారని ఆగ్రహించారు. మూసీ ఒడ్డున నివసిస్తున్న ప్రజలను తరలించి.. అభివృద్ధి చేస్తామంటే కొందరు మోకాలడ్డుతున్నారని మండిపడ్డారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీకి ప్రణాళికలు సిద్ధం చేశామని స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీ కడతామంటే మళ్లీ ఫార్మా కంపెనీలు తెస్తామంటున్నారని చెప్పుకొచ్చారు. ఫ్యూచర్ లేనివాళ్లు ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తామంటున్నారని దుయ్యబట్టారు. ముందు సిద్దిపేట గెలిచిరండి.. ఆ తర్వాత రద్దుపై మాట్లాడదామని హితవు పలికారు. 60 శాతం గ్రీనరీ పెంచుతామంటే కేసులు వేశారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరేమనుకున్నా మూసీ నది ప్రక్షాళన చేసి తీరుతామని రేవంత్‌రెడ్డి అన్నారు. గండిపేట నుంచి గౌరెల్లి వరకు 55 కి.మీ మేర ఈ పనులు చేపడతామని చెప్పారు. సబర్మతి, గంగా రివర్‌ఫ్రంట్‌ల కంటే మెరుగ్గా అంతర్జాతీయ స్థాయిలో దీన్ని తీర్చిదిద్దుతామన్నారు. కాలుష్య రహిత వాతావరణం ప్రజలకు ఇవ్వాలని ప్రయత్నిస్తున్నాం. నగర అవసరాల కోసం 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నాం. ఫ్యూచర్ లేని నేతలు ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని చెబుతున్నారు. వాళ్ల ఫ్యూచర్‌ను ప్రజలు నిర్ణయిస్తే.. ఫాంహౌస్‌కు పరిమితమయ్యారు. ఫ్యూచర్‌సిటీని రద్దు చేస్తానన్న ఆయన ఈసారి సిద్దిపేటలో గెలవరు. కొందరు ఎన్జీటీలో కేసులు వేస్తున్నారు. మూసీలో



కాలుష్యం కంటే.. కల్వకుంట్ల వాళ్ల కడుపులో కాలుష్యమే ఎక్కువ. ఎవరు అడ్డుపడినా అంతర్జాతీయస్థాయిలో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించి తీరుతాం అని అన్నారు. కేసీఆర్ ఫ్యామిలీపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. గుర్రంగూడలో జరిగిన ఈ కార్యక్రమంలో పలు అభివృద్ధి పనులను వర్చువల్ గా ప్రారంభించారు సీఎం రేవంత్. మూసీ పునరుజ్జీవం చేస్తామంటే అడ్డుపడుతున్నారని.. మూసీలో ఉండే కాలుష్యం కంటే కల్వకుంట్లోళ్ల కడుపులో విషం ఎక్కువని అన్నారు. మూసీ పునరుజ్జీవం వద్దంటున్న సుధీర్ రెడ్డి గతంలో మూసీ కార్పొరేషన్ చైర్మెన్ పదవి ఎలా తీసుకున్నారని ప్రశ్నించారు. భూకబ్జాలతో ప్రజలకు సమస్య రావొద్దని హైడ్రా తెచ్చామని... హైడ్రాను భూతంలా చూపిస్తున్నారని మండిపడ్డారు. హైడ్రా పేదల జోలికి వెళ్ళదని.. కబ్జాదారుల భరతం పడుతుందని అన్నారు. ఢిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకొని ప్రజలు ఇబ్బంది పడుతున్నారని.. మన హైదరాబాద్ కు ఆ పరిస్థితి రావొద్దని మొక్కల పెంపకం చేపట్టామని అన్నారు.

# మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

(మొదటి పేజీ తరువాయి)

మైనార్టీల సంక్షేమం, వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శనివారం ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు. ఉర్దూ అకాడమీ స్వర్ణోత్సవాల సందర్భంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తో పాటు అన్ని జిల్లా కేంద్రాల్లో ఉర్దూ సంస్కృతిని ప్రతిబింబించేలా పెద్ద ఎత్తున 'ముషాయిరా' (కవి సమ్మేళనాలు) నిర్వహించనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఈ కార్యక్రమం నిర్వాహణకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలను అన్ని రకాల ఆధునిక హంగులు, వసతులతో నిర్మిస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 20 రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం పూర్తయి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయని, మరో 17 పాఠశాలలు నిర్మాణ దశలో ఉన్నాయని అధికారులు ఈ సందర్భంగా వివరించారు. దీనిపై భట్టి విక్రమార్క స్పందిస్తూ... అసంపూర్తిగా మిగిలిపోయిన మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల భవనాల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. పనులు ఎక్కడా ఆగకుండా ఒక నిర్ణీత టైమ్ క్యాలెండర్‌ను రూపొందించుకుని, దాని ప్రకారమే పనులు పూర్తయ్యేలా పర్యవేక్షణ చేయాలని, మిగిలిన 17 పాఠశాల భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మైనార్టీ యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించేందుకు మరియు వారిని ఆర్థికంగా నిలబెట్టడానికి రాజీవ్ యువ వికాసం' పథకం ద్వారా పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు చేయడానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. క్రిస్టియన్ మైనార్టీల సంక్షేమం కొరకు ప్రత్యేకంగా రూ. 50 కోట్లు ఖర్చు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ నిధులను క్రిస్టియన్ మైనార్టీ యువత స్వయం ఉపాధి రంగంలో రాణించడానికి తగిన ఆర్థిక ప్రోత్సాహం అందించడానికి కేటాయిస్తామన్నారు. మైనార్టీ సంస్థలకు సంబంధించిన విలువైన వక్ఫ్ మరియు ఇతర భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడేందుకు తగిన చట్టపరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే, మైనార్టీల స్మశాన వాటికల చుట్టూ ప్రహరీ గోడల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఇందుకోసం తక్షణమే ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. ముస్లిం జనాభా ఎక్కువగా ఉన్న జిల్లా, డివిజన్ కేంద్రాల్లో స్మశాన వాటికల ఏర్పాటుకు అవసరమైన స్థలాలను సేకరించి కేటాయించాల్సిందిగా జిల్లా కలెక్టర్లకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేయనున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు.

# వానాకాలం సాగుకు రైతులకు అండగా ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

ఈ నిధులను విడుదల చేయనున్నారు. రైతు భరోసా కింద రైతులకు ప్రభుత్వం ఏటా ఎకరానికి రూ.12 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తోంది. ఈ పెట్టుబడి సాయాన్ని రెండు పంటల కాలాలకు ఖరీఫ్, రబీ కాలంలో విడగొట్టి, ప్రతి సీజన్‌కు ఎకరాకు రూ. 6,000 చొప్పున నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తోంది. మరోవైపు.. 23వ ప్రధాన మంత్రి కిసాన్ యోజన పథకం సంబంధిత నిధులను కేంద్రం ఈ నెల 20న విడుదల చేయనుంది. పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ జిల్లాలోని తారకేశ్వర్‌లో జరిగే కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ నిధులను విడుదల చేయనున్నారు. దీంతో ఒక్కో రైతు ఖాతాలో రూ. 2 వేలు చొప్పున నగదు జమ కానుంది. దీంతో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు 10 రోజుల తేడాతో రైతుల ఖాతాల్లో నగదు జమ చేయనున్నాయి. సచివాలయంలో మంత్రులతో ప్రత్యేకంగా నిర్వహించిన సమావేశంలో పలు అంశాలపై సీఎం చర్చించారు. హైదరాబాద్ మెట్రో రైలు, ధాన్యం కొనుగోళ్లు, వీబీజీ రాంజీ పథకం, కేంద్ర ప్రభుత్వ వైఖరి తదితర అంశాలపై మంత్రులతో చర్చలు జరిపారు. వానాకాలం రైతు భరోసా నిధులు విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్నామని భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. జూన్ 30వ తేదీన మధిరలో రైతు సమ్మేళనం పేరిట నిర్వహించే బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధులు విడుదల చేస్తారని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్ల సమావేశంలో వివరించారు. ఏడు రకాల సన్నాలకు బోనస్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. మార్కెట్లో వాటికి ఉన్న డిమాండ్ మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. మన రాష్ట్రం నుంచి కేంద్రం తక్కువ ధాన్యం సేకరించడంపై ఈ సమావేశంలో ఆందోళన వ్యక్తమైందని పేర్కొన్నారు. మొత్తం ధాన్యం కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా కేంద్రాన్ని డిమాండ్ చేశామని తెలిపారు. కేంద్రం కనీస మద్దతు ధర ఇచ్చి కొనే ధాన్యాన్ని మాత్రమే తెలంగాణ కొనాలని నిర్ణయించామన్నారు. ఎరువుల కోటాను వెంటనే విడుదల చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఇదే అంశంపై పలుమార్లు కేంద్రానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖలు రాశారని గుర్తు చేశారు. త్వరలో ఢిల్లీకి వెళ్లి ఆయా అంశాలను కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని నిర్ణయించామన్నారు. రామగుండంలో తయారయ్యే యూరియాలో అత్యధిక శాతాన్ని తెలంగాణకే కేటాయించాలని కేంద్రానికి స్పష్టం చేశారు.

# రామగుండం ఎరువులు మనకే కేటాయించాలి

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణకు ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతామని పేర్కొన్నారు. కేంద్రం ఎంఎస్పీ ప్రకటించి కొనుగోలు నుంచి తప్పుకుంటుందని మంత్రి తుమ్మల విమర్శించారు. ఒక్క గింజ మొక్కజొన్నని కూడా కేంద్రప్రభుత్వం ఎందుకు కొనలేదని నిలదీశారు. ఈ విషయాన్ని తెలంగాణ రైతాంగంపై కక్ష అనుకోవాలా అన్నారు. కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు మంత్రుల బృందం ఢిల్లీకి వెళ్తామని స్పష్టం చేశారు. తొలకరి వర్షానికే విత్తనాలు వేస్తే రైతులు నష్టపోతారని చెప్పారు. రెండుసార్లు వర్షం పడితేనే సరిపడా తడి వస్తుందని.. అన్నదాతలు ఈ విషయాన్ని గమనించా లని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఇకపోతే రైతు మరణించిన సందర్భంలో వారి కుటుం బాలకు ఆర్థిక భరోసా కల్పించే రైతు బీమా పథకాన్ని ప్రభుత్వం అత్యంత బాధ్యతతో అమలు చేస్తోందన్నారు. ఎల్ఐసీకి చెల్లించాల్సిన మొత్తం వార్షిక ప్రీమియాన్ని ప్రభుత్వం ఇప్పటికే చెల్లించిందన్నారు. ల్గ÷తు బీమా పథకాన్ని నిలిపివేసినట్లు బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ప్రచారం పూర్తిగా అసత్యమని మంత్రి తుమ్మల అన్నారు. రైతు సంక్షేమం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి రాజీ పడదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రైతులకు ఉపయోగపడే ఏ ఒక్క పథకాన్ని నిలిపివేసిన దాఖలాలు లేవని, పథకాలను నిలిపివేసి రైతులను ఇబ్బందులకు గురిచేసిన చరిత్ర గత ప్రభుత్వానిదే అని దుయ్యబట్టారు. గత ప్రభుత్వం రైతులకు ఉపయోగపడే వ్యవసాయ యాంత్రీకరణ, సాయిల్ హెల్త్ టెస్ట్, సబ్సిడీపై విత్తనాలు వంటి పథకాలను నిలిపివేయడమే కాకుండా స్టేట్ వాటాను విడుదల చేయకుండా కేంద్ర ప్రాయోజిత పథకాలను సైతం రైతులకు దూరం చేసిందని విమర్శించారు. మా ప్రభుత్వం అధికారం లోకి రాగానే గత ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ను ఎలాంటి బేషజాలకు పోకుండా అమలు చేయడమే కాకుండా.. గత ప్రభు త్వం ఆపేసిన పథకాలను పునరుద్ధరిస్తూ రైతులకు అండగా నిలుస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదే అని పేర్కొన్నారు.

## కొత్త డార్క్ వెబ్‌గా టెలిగ్రామ్ యాప్

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించిన కొన్ని ముఠాలు టెలిగ్రామ్ వేదికగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ ఇటీవల దీనిపై కేంద్రం తాత్కాలిక నిషేధం విధించింది. ప్రశ్నపత్రాల లీకేజీ, తప్పుడు వార్తల వ్యాప్తిని నివారించేందుకు, మోసపూరిత నెట్‌వర్క్‌లను అరికట్టడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రం తెలిపింది. జూన్ 22 వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని వెల్లడించింది. ఈ సందర్భంగా క్రిమినల్ నెట్‌వర్క్‌లు, అతివాద ముఠాలు, సైబర్ నేరగాళ్లు ఈ యాప్‌ను దుర్వినియోగం చేస్తున్న తీరును కేంద్రం అందులో వివరించింది. గోప్యతకు సంబంధించి టెలిగ్రామ్‌లో ఉన్న అధునాతన ఫీచర్లు క్రిమినల్ నెట్‌వర్క్‌లను ఎక్కువగా ఆకర్షిస్తున్నాయని పేర్కొంది. ఇందులోని ప్రైవసీ సెట్టింగ్‌లతో యూజర్లు తమ టెలిగ్రామ్ ఐడీలు, ఫోన్ నంబర్లు వంటి గుర్తింపు వివరాలను దాచిపెట్టేందుకు వీలు లభిస్తోంది. ఇది కొత్త డార్క్ వెబ్‌గా మారింది. క్రిమినల్స్ డార్క్ వెబ్ లింక్‌లతో పరస్పరం అనుసంధానం చేసుకుంటున్నారు. దీంతో అధికారులు వారిని ట్రాక్ చేయలేక పోతున్నారని కేంద్రం తమ అఫిడవిట్‌లో ఆరోపించింది. ఇక, హింసాత్మక, తీవ్రవాదం, ఉగ్రవాద సంస్థలకు సంబంధించిన కంటెంట్‌ను ప్రచారం చేయడానికి టెలిగ్రామ్ గ్రూపులు, ఛానెళ్లను ఉపయోగిస్తున్నారని కేంద్రం ఆందోళన వ్యక్తం చేసింది.

## ఆధార్ కార్డు ఐడెంటిటీకి మాత్రమే పరిమితం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

విచారించింది. ఈ పిటిషన్ పై కేంద్ర ప్రభుత్వం, అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది. ఆధార్‌ను ఐడెంటిటీ ప్రూఫ్ గా మాత్రమే వాడాలని పౌరసత్వం, నివాసం, అడ్రస్, పుట్టిన తేదీకి సంబంధించిన రుజువుగా వినియోగించకుండా కేంద్ర, రాష్ట్ర, ఎన్నికల సంఘాలకు ఆదేశాలు జారీ చేయాలని పిటిషన్‌లో కోరారు పిటిషనర్ అశ్వినీ కుమార్ ఉపాధ్యాయ్. ఓటరు నమోదుకు బర్త్ డేట్, రెసిడెంట్ ప్రూఫ్ లకు ఆధార్ కార్డును వినియోగిస్తున్నారని, ఇది ఆధార చట్టానికి విరుద్ధమని పిటిషనర్ వాదించారు. ఆధార్ చట్టం, 2016లోని సెక్షన్ 9 'ఆధార్ పౌరసత్వానికి లేదా రెసిడెంట్ కు ప్రూఫ్ కాదని స్పష్టంగా తెలిపింది ఉడాయ్. అయినప్పటికీ, ఆధార్‌ను స్కూల్ అడ్మిషన్లు,ప్రాపర్టీ కొనుగోలు, బర్త్ ప్రూఫ్ రేషన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ పొందడం కోసం వయస్సు, పౌరసత్వం, నివాస ధృవీకరణ పత్రంగా ఉపయోగించడమే కాకుండా, కొత్త ఓటరు నమోదుకు, పుట్టిన తేదీకి, నివాస ధృవీకరణ పత్రంగా కూడా వాడుతున్నారు. ఈ విధంగా, చొరబాటుదారులు, అక్రమ వలసదారులు ఆధార్‌ను ఉపయోగించి వివిధ డాక్యుమెంట్లను పొందుతున్నారని పిటిషన్‌లో కోర్టుకు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలలో ధృవీకరణ వ్యవస్థను సమగ్రంగా ప్రక్షాళన చేయాలని, సంస్కరణలను పర్యవేక్షించేందుకు విశ్రాంత సుప్రీంకోర్టు న్యాయమూర్తితో పాటు సైబర్ సెక్యూరిటీ, ఫోరెన్సిక్ నిపుణులతో కూడిన ఉన్నత స్థాయి పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేయాలని పిటిషన్‌లో కోరారు.

## హైదరాబాద్‌లో జనసేన కార్యాలయం

(మొదటి పేజీ తరువాయి)

తెలుస్తోంది. ఈ కార్యక్రమానికి హాజరు కావాలని ఇప్పటికే రాష్ట్రంలోని జనసైనికులు, వీరమహిళలు, నాయకులకు ఆహ్వానం అందినట్లు తెలుస్తోంది. పార్టీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవానికి భారీగా జనసైనికులు తరలి వస్తారని నేతలు అంచనా వేస్తున్నారు. తెలంగాణ రాజకీయాల్లో జనసేన కార్యకలాపాలకు ఈ నూతన కార్యాలయం కేంద్రంగా మారనుందనే ప్రచారం సాగుతోంది. ఈ కొత్త కార్యాలయం ఏర్పాటు తర్వాత.. రాష్ట్రంలో పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణం, చేరికలపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫోకస్ చేస్తారని తెలుస్తోంది.

## ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

పొన్నం మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్, పెద్దపల్లి బస్ డిపో పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. వేములవాడ, కథలాపూర్ బస్ స్టేషన్లకు త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. హుజూర్‌నగర్, కోదాడ, నాగర్‌కర్నూల్ బస్ స్టేషన్లకు కూడా మంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ములుగు బస్ స్టేషన్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మహాలక్ష్మి పథకంపై ప్రత్యేక అధ్యయనం చేయాలని సూచించారు. మహిళా సంఘాలకు చెందిన 553 బస్సుల పనితీరుపై మంత్రి నివేదిక కోరారు. రాష్ట్రంలో 1,050 ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణపై సమగ్ర నివేదిక అందించా లని ఆదేశించారు. ఆర్టీసీ వద్ద 10,173 బస్సులు.. 38,128 మంది ఉద్యోగులు ఉన్నారని, రోజుకు 61 లక్షల మంది ప్రయాణికులు టీజీఎస్ఆర్టీసీ సేవలు పొందుతున్నట్లు తెలిపారు. పెండింగ్ కారుణ్య నియామకాలను వెంటనే పూర్తి చేయాలని అధికారులను పొన్నం ఆదేశించారు. తొలగించిన ఉద్యోగుల్లో 244 మందికి ఇప్పటికే విధుల్లోకి అవకాశం ఇచ్చినట్లు తెలిపారు. ఉద్యోగి శంకర్ కుటుంబానికి రూ.1 కోటి చెక్కును ఆర్టీసీ అందజేయనున్నట్లు తెలిపారు. శంకర్ కుటుం బంలో ఒకరికి ఉద్యోగంతో పాటు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినట్లు చెప్పారు. దక్షిణ భారత రవాణా శాఖ మంత్రులతో త్వరలో ప్రత్యేక సమావేశం జరగనుందని మంత్రి పొన్నం పేర్కొన్నారు.

## పవన్ కళ్యాణ్‌పై ఎందుకు కేసు పెట్టలేదు

**కరీంనగర్,జూన్ 18:** ప్రాంతీయవాదాన్ని వేర్పాటువాదంతో పోల్చిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు కేసు పెట్టలేదని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కవిత ప్రశ్నించారు. కేసు పెట్టడం చేతగాని ప్రభుత్వం తెలంగాణలో ఉందని విమర్శించారు. కరీంనగర్‌లో తెలంగాణ రక్షణ సేన జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఈ విషయాన్ని ప్రాధాన్యత లేని అంశంగా భావిస్తోందన్నారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక పలువురు నేతలు తెలంగాణ భావజాలంపై దాడి చేస్తున్నారని ఆరోపించారు. ఉద్యమానికి అండగా నిలిచిన కరీంనగర్‌లో తెలంగాణ తల్లి విగ్రహం లేకపోవడం ప్రజల త్యాగాలను అవమాన పరిచినట్లేనని కవిత అన్నారు. ఇకపోతే మాజీమంత్రి కేటీఆర్‌పై కల్వకుంట్ల కవిత షాకింగ్ కామెంట్స్ చేశారు. కేటీఆర్ సిరిసిల్లాకు వీకెండ్‌లో వచ్చి వెళ్లిపోతారని ఎద్దేవా చేశారు. సిరిసిల్లలో కవిత పర్యటించి. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ సర్కార్ రైతన్నల నడ్డి విరిస్తే కేటీఆర్ ఎందుకు మాట్లాడట్లేదని ప్రశ్నించారు. సిరిసిల్లలో సెస్ ఆగమాగం అయితే కేటీఆర్ ఎందుకు పట్టించుకోలేదని నిలదీశారు. రైతు డిస్కంలపై ఇప్పటి వరకు కేటీఆర్ ఎందుకు నోరెత్తలేదని కవిత ప్రశ్నల వర్షం కురిపించారు. రైతు డిస్కం కావాలో, వద్దో ఆయన ఎందుకు చెప్పలేదని నిలదీశారు. నేరెళ్లలో అక్రమ ఇసుక సంపాదన కోసం దళితులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారని ధ్వజమెత్తారు. నేరెళ్ల బాధితులకు ఇప్పటి వరకు ఎలాంటి న్యాయం జరగలేదని చెప్పుకొచ్చారు. నేరెళ్ల ఇసుక బాధితుల తరపున కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. కార్పొరేటర్‌గా వచ్చి.. నేరెళ్ల బాధితుల ఓట్లతో బండి సంజయ్ కేంద్రమంత్రి అయ్యారని కవిత పేర్కొన్నారు.

## నెత్తురోడిన రాష్ట్ర రహదారులు

(మొదటి పేజీ తరువాయి)

కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. దేవరుప్పుల మండలంలో కిరాణా దుకాణం నిర్వహించే జాట్ రోహిత్, యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బండ కొత్తపల్లికి చెందిన మధు.. టాటా ఏస్ మినీ ట్రక్కులో హైదరాబాద్ నుంచి కిరాణా సామగ్రి తీసుకొస్తుండగా.. తెల్లవారుజామున జనగామ జిల్లా లింగాలఘనపూర్ మండలం నెల్లుట్ల సమీపంలోకి రాగానే ట్రక్కు టైరు పంక్చర్ అయింది. అదే దారిలో వెళ్తున్న లారీని ఆపి జాకీ తీసుకున్నారు. లారీ క్లీనర్ రాజేందర్, ట్రక్కు డ్రైవర్ మధు, కిరాణా దుకాణ యజమాని రోహిత్.. పంక్చర్ అయిన టైరును మారుస్తున్న క్రమంలో వెనుక నుంచి మరో లారీ వేగంగా వచ్చి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో ఇద్దరు జనగామ జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మల్కాజిగిరి జిల్లా మేడ్చల్ పరిధిలోని తుర్కపల్లి-మురహరిపల్లి మధ్య ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కరీంనగర్ నుంచి హైదరాబాద్ వైపు వస్తున్న కారు అదుపుతప్పి డివైడర్‌పైకి దూసుకెళ్లింది. ఆ తర్వాత అతి వేగంతో ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సమాచారం అందిన వెంటనే మేడ్చల్ పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు ముమ్మరం చేశారు. కారులో నుంచి మృతదేహాలను వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుల వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. ఈ ప్రమాదంతో హైవేపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. దీంతో పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేసేందుకు యత్నించారు. వికారాబాద్‌జిల్లా పరిగి మండలం చిగురాల్‌పల్లి వద్ద బైక్‌ను టిప్పర్ లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో మోమిన్‌కలాన్‌కు చెందిన జావీద్‌పాషా (30) అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా.. మరో ముగ్గురు గాయపడ్డారు. హైదరాబాద్ నుంచి జగిత్యాల వైపు వెళ్తున్న కారు, డీసీఎం వ్యాన్ సిరిసిల్ల బైపాస్‌పై ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న అభిషేక్ అక్కడికక్కడే మృతిచెందాడు. మరో ముగ్గురు గాయపడ్డారు. కారులో ప్రయాణిస్తున్న వారిది జగిత్యాలగా తెలుస్తోంది. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. క్షతగాత్రులను చికిత్స

మానవాళికి TGTEL/25/A1132
జనంవార్త
ప్రతి అక్షరం.. జనం కోసం..

## కెపిహెచ్ బి లో తాగునీటి సంపు,రిజర్వాయర్ నిర్మించాలని ముఖ్యమంత్రికి వినతి

**కూకట్ పల్లి,జూన్ 18 (జనంవార్త)**
కేపిహెచ్ బి కాలనీ 15 వ ఫేస్ లో మంచి నీటి సంపు, రిజర్వాయర్ నిర్మించాలని రాష్ట్రముఖ్య మంత్రి కి సోమవారం కేపిహెచ్ బి కాలనీ 15 వ ఫేస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, రాష్ట్ర సిపిఐ నాయకులు శివప్రసాద్ ముఖ్య మంత్రి కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అల్పాదాయ వర్గాల కోసం ఏర్పాటు చేయబడ్డ హౌసింగ్ బోర్డ్ సంస్థ కూకట్ పల్లి లోని 15వ ఫేస్ ను 2021లో ఫైనల్ లేఅవుట్ గా నిర్ణయించి 941 మంది లబ్ది దారులకు ప్లాట్లు కేటాయించారు. ఈ లేఔట్ లబ్ధిదారులకు మౌలిక వసతుల ఏర్పాటులో భాగంగా మంచినీటి సౌకర్యం కొరకు హౌసింగ్ బోర్డ్ అధికారులు ఏకరం స్థలం కేటాయించారు. లబ్ధిదారుల ద్వారా మంచినీటి సంపు నిర్మాణం కోసం సేకరించిన రూ. 2 కోట్ల రూపాయలు, ఎకరం స్థలాన్ని హౌసింగ్ బోర్డ్ అధికారులు జలమండలి అధికారులకు 2001 సంవత్సరంలోనే జలమండలి అధికారులకు అప్పగించారు. 25 సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు జలమండలి అధికారులు స్పందించకుండా సంపు,రిజర్వాయర్ లను నిర్మించకుండా15 వ ఫేస్ లబ్ధిదారులకు నీటి కటకట సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గత 25 సంవత్సరాలుగా ప్రభుత్వాలు మారుతున్న 15వ పేస్ లబ్ధిదారుల దాహం తీరటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 25 సంవత్సరాలుగా ఎన్నోసార్లు జలమండలి అధికారులకు వినతి పత్రాలు అందజేసినప్పటికీ పట్టించుకోలేదన్నారు. మా ఆవేదనను సిపిఐ రాష్ట్ర శాసనసభాపక్ష నాయకుడు సాంబశివరావు కు మొరపెట్టుకుంటే ఈ సమస్య పరిష్కరించాలంటూ ముఖ్యమంత్రిని లేఖ ద్వారా కోరారన్నారు. ఇప్పటికైనా జలమండలి హౌసింగ్ బోర్డ్ అధికారులు స్పందించి సంపు, రిజర్వాయర్ నిర్మించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని లేనిపక్షంలో 15వ ఫేస్ లబ్ధిదారులందరి తో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు.

## ఘనంగా కట్ట మైసమ్మ ఆలయ ప్రథమ వార్షికోత్సవం

**అమ్మవారిని దర్శించుకున్న మాజీ చైర్మన్.**

**ఆలయ అభివృద్ధికి సహకారం బైరెడ్డి మల్లారెడ్డి.**



**నాగారం,జూన్ 18 (జనంవార్త)**
నాగారం డివిజన్ పరిధిలోని కట్ట మైసమ్మ తల్లి ఆలయ ప్రథమ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ వార్షికోత్సవంలో మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి పాల్గొని కట్ట మైసమ్మ తల్లి దయతో పట్టణ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారులు శాలువాతో ఘనంగా సత్కరించి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బైరెడ్డి మల్లారెడ్డి, దయాకర్ రావు,కృష్ణ దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

**ఆలయ అభివృద్ధికి కృషి:బైరెడ్డి మల్లారెడ్డి.**
కట్ట మైసమ్మ తల్లి ఆలయ నిర్మాణ అభివృద్ధి పనులకు బిజెపి సీనియర్ నాయకులు బైరెడ్డి మల్లారెడ్డి తన స్వంత నిధులతో పనులను కొనసాగిస్తున్నాడని అత్తారం రజినీకాంత్ తెలిపారు.

## బాలానగర్‌లో అక్రమంగా తరలిస్తున్న గంజాయి ముఠా గుట్టురట్టు

**బాలానగర్ జూన్ 19** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో బాలానగర్ లో మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ క్రమంలో బాలానగర్ పరిధిలోని నరసాపూర్ ఎక్స్‌రోడ్ వద్ద నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో గంజాయి విక్రయాలు, రవాణాకు పాల్పడుతున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు. ఈ దాడిలో నలుగురు యువకులను అదుపులోకి తీసుకోగా, మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, నరసాపూర్ ఎక్స్‌రోడ్ ప్రాంతంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న కొందరు వ్యక్తులను తనిఖీ చేయగా వారి వద్ద భారీ మొత్తంలో గంజాయి ఉన్నట్లు గుర్తించారు. వెంటనే వారిని అదుపులోకి తీసుకుని విచారించగా మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలకు సంబ ంధించిన వివరాలు వెలుగులోకి వచ్చాయి. అరెస్టు అయిన వారిలో జింకా అంజి (24), బాలానగర్‌లోని ఓ ఎలక్ట్రికల్ తయారీ సంస్థలో కార్మికుడిగా పనిచేస్తుండగా, సమగతి లోకేష్ (19), మరియాల అక్షయ్ కుమార్ (19)లు సికింద్రాబాద్‌లోని డిగ్రీ కళాశాలలో బీబీఎస్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు. అలాగే ఇమాంశ్ సింగ్ అలియాస్ ఇమ్మాన్యుయేల్ అలియాస్ సోను (27) కొంపల్లిలోని అమెజాన్ లాజిస్టిక్స్‌లో కార్మికుడిగా పని చేస్తున్నాడు. ఈ ముఠాకు చెందిన కార్తీక్ రియో అనే వ్యక్తి



ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు పోలీసు లు వెల్లడించారు. నిందితుల వద్ద నుంచి సుమారు 4 కిలోల గంజాయి, మొబైల్ ఫోన్లు, అలాగే రెండు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వస్తువుల విలువ గణనీయంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రాథమిక విచారణలో గంజాయిని ఇతర ప్రాం తాల నుంచి తెప్పించి నగరంలోని యువతను లక్ష్యంగా చేసుకుని విక్రయిస్తున్నట్లు అనుమా నాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ముఠాకు మరెవరికైనా సంబంధాలు ఉన్నాయా? గంజాయి సరఫరా ఎక్కడి నుంచి జరుగుతోంది? అనే కోణాల్లో పోలీసులు లోతుగా దర్యాప్తు కొనసాగి స్తున్నారు. ఈ ఘటనపై సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేసిన పోలీసులు, పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పోలీసులు సూచిం చారు."నగరంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణాను ఏ మాత్రం ఉపేక్షించబోమని, ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని" పోలీసులు హెచ్చరించారు

# కట్ట మైసమ్మను దర్శించుకున్న సాయినాథ్ గౌడ్





**నాగారం,జూన్ 18 (జనంవార్త)**
నాగారం డివిజన్ పరిధిలోని కట్ట మైసమ్మ తల్లి ఆలయ ప్రథమ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా గురువారం నిర్వహించారు.ఈ వార్షికోత్సవంలో మాజీ వార్డు సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్నంరాజు సాయినాథ్ గౌడ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు విజయ్ శాలువాతో ఘనంగా సత్కరించి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కృష్ణ, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారాహి దేవికి ప్రత్యేక పూజలు: సాయి నాథ్ గౌడ్ నాగారం డివిజన్ పరిధిలోని లోకేశ్వర కాలనీ శ్రీవారాహి దేవి, ప్రసన్న, వెంకటేశ్వర, అయ్యప్ప దేవస్థానం ప్రథమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ వార్డు సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్నం రాజు, సాయినాథ్ గౌడ్ పాల్గొని అమ్మవారి కరుణాకటాక్షంతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు శివ కార్తీక్ అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఐదు లక్షలతో బస్టాండ్ నిర్మాణానికి భూమి పూజ

**ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 18** బస్టాండ్ నిర్మాణానికి విశ్రాంతి ఏజిఎం జాటోత్ హనుమంతు ముందుకు వచ్చారు 5 లక్షల వ్యయంతో బస్టాండ్ నిర్మాణానికి భూమి పూజ చేశారు పుట్టిన ఊరు ప్రజల సమస్యల పరిష్కారం కోసం సచ్చంతంగా ముందుకు వచ్చి హనుమంతు దంపతులు సర్పంచ్ వంశవతి అభినందించారు ఈ సందర్భంగా వారిని చాలువతో సన్మానించారు ఉపసర్పంచ్ తిరుపతి పంచాయతీ కార్యదర్శి నాగరాజు గ్రామస్తులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదాల్లో తెలంగాణ టాప్.. కేంద్రం నివేదికలో షాకింగ్ నిజాలు..!

**హైదరాబాద్:**దేశంలోని ఇతర ప్రధాన రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో రోడ్డు ప్రమాదాలు ఆందోళనకర స్థాయిలో పెరుగుతున్నాయి. కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా గణాంకాలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. 2023లో రాష్ట్రవ్యాప్తంగా 22,903 రోడ్డు ప్రమాదాలు నమోదు కాగా, 2024 నాటికి ఆ సంఖ్య 25,986 కి చేరింది. కేవలం ఏడాది కాలంలోనే ప్రమాదాల సంఖ్య 13.5 శాతం పెరగడం గమనార్హం. ఇది జాతీయ సగటు వృద్ధిరేటు (1.5 శాతం) కంటే చాలా రెట్లు అధికంగా ఉండటం గమనార్హం.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

**-- సీపీఐ కూకట్ పల్లి మండల కార్యదర్శి జి. కృష్ణ**



**బాలానగర్ జూన్ 19**
సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలి సీపీఐ బృందం పరిశీలించింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి పరచాలని సీపీఐ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మూసాపేట్ డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించిన సీపీఐ బృందం పరిశీలించింది. కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను వెంటనే ఏర్పాటు చేయాలని సీపీఐ కూకట్ పల్లి మండల కార్యదర్శి జి. కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సీపీఐ నాయకుల బృందం మూసాపేట్ డివిజన్ పరిధిలో జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించింది. ఈ మేరకు పాఠశాలలోని వివిధ సమస్యలను ఉపాధ్యాయులు, విద్యార్థులను అడిగి తెలుసుకున్న సీపీఐ నాయకులు, ప్రస్తుతం విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సరైన తరగతి గదులు లేకపోవడం, కొన్ని ప్రాథమిక వసతులు కొరవడటం, మధ్యాహ్న భోజన నిర్వహణలో మెరుగుదల అవసరం ఉందని గుర్తించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జి. కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం ద్వారా పేద మరియు మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తు అందించవచ్చన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని అనేక ప్రభుత్వ పాఠశాలల్లో తగిన మౌలిక సదుపాయాలు లేకపోవడం, విద్యార్థులకు యూనిఫారాలు సకాలంలో అందకపోవడం వంటి సమస్యలు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టడంతో పాటు, తాగునీరు, మరుగుదొడ్లు, ఫర్నిచర్, ఆట స్థలాలు, విద్యా సామగ్రి వంటి సదుపాయాలను మెరుగుపరచాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందించి, విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా అన్ని వసతులు కల్పిస్తేనే ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజల విశ్వాసం మరింత పెరుగుతుందని సీపీఐ నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కూకట్ పల్లి మండల కార్యదర్శి జి. కృష్ణతో పాటు కె. మనోహర్, చారి, రంగన్న, రాములు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం తమ పోరాటం కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు.

## కష్టకాలంలో పని చేసిన ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకుంటా

**నాగర్ కర్నూల్ :** పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ ( దీ=ా ) పార్టీ కోసం, రేపటి గెలుపు కోసం కొట్లాడే కార్యకర్తను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి ( )అన్నారు. ఇంటికి పునాది ఎంత ముఖ్యమో పార్టీకి కార్యకర్తలు అంతే ముఖ్యమని పేర్కొన్నారు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని తీగల వెంకటస్వామి కన్వెన్షన్‌లో బీఆర్ఎస్ నియోజకవర్గ పార్టీ కార్యకర్తల సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు పార్టీలోకి వచ్చి అన్ని అనుభవించి అధికారం పోయాక కడుపు మీద తన్ని పోయే నాయకులు అవసరం లేదని వెల్లడించారు. కావాల్సింది . పార్టీ గెలుపు కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను గుర్తించి వారిని అక్కున చేర్చుకోవడమే తన లక్ష్యమని అన్నారు.వలస లీడర్స్ వల్లే పార్టీకి నష్టం జరిగిందని పేర్కొన్నారు. గ్రూపులు కట్టే వారిపై చర్యలు




తీసుకుంటామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ని అధికారంలోకి తెచ్చుకుందాం. బాపు కేసీఆర్ ( ఖజ= ) ను మరొకసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇష్టమున్నట్లు మాట్లాడుతున్నాడని ఆరోపించారు. బీఆర్ఎస్ దిమ్మెలను కూల్చడం చంద్రబాబు వల్లే కాలేదు. ఇంకా నీ వల్ల ఏమవుతుందని అన్నారు. బీఆర్ఎస్ దిమ్మనే ఢిల్లీని గజాగజా విషయాన్ని గుర్తుకు తెచ్చుకోవాలని సూచించారు.అబద్దాల హామీలతో అధికారంలోకి వచ్చి మొండి చేయి చూపిన కాంగ్రెస్‌కు ప్రజలు తగ్గిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ సమ్మేళనంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, పార్టీ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ,రాష్ట్ర కార్యదర్శి బైకని శ్రీనివాస్ యాదవ్, జిల్లా ఇన్‌చార్జి మెట్టు శ్రీనివాస్ , నాగర్ ం ఇన్‌చార్జి జహంగీర్ తదితరులు హాజరయ్యారు.

TGTEL/25/A1132
జనంవార్త
ప్రతి అక్షరం.. జనం కోసం..

# రుణం మంజూరులో జాప్యం - ప్రభుత్వంపై రోజుకు రూ.2.5 కోట్ల వడ్డీ భారం



**హైదరాబాద్** :మెట్రో రైలు మొదటి దశను స్వాధీనం చేసుకునేందుకు మంజూరైన రూ. 13,527 కోట్ల రుణ ఒప్పందం అమల్లో జాప్యం తెలంగాణ ప్రభుత్వానికి గుదిబండగా మారే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఒప్పందం కుదిరి ఇరవై రోజులు దాటినా ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్ఎఫ్సీ) సదరు సొమ్ము విడుదల చేయడం లేదు. ఆలస్యానికి సాంకేతిక అంశాలు కారణమా, రాష్ట్ర ప్రభుత్వం ఆరోపించినట్లుగా రాజకీయ కోణమా అనేది పక్కనపెడితే రుణం మంజూరులో జాప్యంతో తెలంగాణ ప్రభుత్వంపై రోజుకు సరాసరిన రూ.రెండున్నర కోట్ల భారం పడుతోంది.రుణాలను రీషెడ్యూల్ చేయాలని నిర్ణయం : మెట్రో రైలు మొదటి దశను ఎల్అండ్టీ నుంచి స్వాధీనం చేసుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏప్రిల్ 29న ఒప్పందం చేసుకున్న విషయం తెలిసిందే. రూ.1,461 కోట్ల ఈక్విటీ చెల్లించి 100 శాతం షేర్లను కొనుగోలు చేసింది. అప్పటివరకు హైదరాబాద్? మెట్రోపై ఉన్న రూ.13,538 కోట్ల అప్పును రాష్ట్ర ప్రభుత్వం పేరు మీదకు బదలాయించుకునేలా ఒప్పందం కుదిరింది. అయితే గతంలో మెట్రో నిర్మాణం కోసం సంస్థ తీసుకున్న అప్పుల తాలూకు వడ్డీ రేట్లు అధికంగా ఉండటంతో రుణాలను రీషెడ్యూల్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.కాగా అంత మొత్తం రుణంగా ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ ఐఆర్ఎఫ్సీ ముందుకువచ్చింది. ఈ మేరకు హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ (హెచ్ఎంఆర్ఎల్), ఎల్ అండ్ టీ మెట్రోరైలు (హైదరాబాద్) లిమిటెడ్, ఐఆర్ఎఫ్సీ మధ్య గత నెల 25న ఢిల్లీలో త్రైపాక్షిక ఒప్పందం కుదిరింది. గత నెలాఖరు నాటికి రుణం మంజూరు అయితే జూన్ 1 నుంచి మెట్రో మొదటి దశ ప్రభుత్వం యాజమాన్యంలోకి రావడంతో పాటు వడ్డీ భారం తగ్గుతుందని తెలంగాణ ప్రభుత్వం అంచనా వేసింది.ఇప్పటికే రూ.130 కోట్ల వడ్డీ : మెట్రో స్వాధీన ఒప్పందం కుదిరిన ఏప్రిల్ 29 నుంచే అప్పులపై వడ్డీ భారాన్ని తెలంగాణ ప్రభుత్వం భరిస్తోంది. ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్ఎఫ్సీ)తో ఒప్పందం, రుణ మంజూరు ప్రక్రియ 30 రోజుల్లో పూర్తవుతుందని, వడ్డీ భారం దాదాపు రూ.80 కోట్ల వరకు భరించాల్సి వస్తుందని తెలంగాణ ప్రభుత్వం లెక్కలు వేసింది. ఒప్పందం కుదిరి ఇరవై రోజులు దాటినా ఐఆర్ఎఫ్సీ నుంచి రుణం మంజూరు కాకపోవడంతో తెలంగాణ ప్రభుత్వంపై వడ్డీ భారం రోజురోజుకు పెరుగుతోంది. వడ్డీ ఇప్పటికే రూ.130 కోట్లు దాటింది.కేంద్రమంత్రిని కలిసినా ఫలితం లేదు : రుణం మంజూరు విషయంలో ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ విధించిన అన్ని షరతులకు తెలంగాణ ప్రభుత్వం అంగీకారం తెలిపింది. గ్యారంటీ కూడా ఇచ్చింది. నేరుగా ఆర్బీఐ నుంచే రుణం తాలూకు కిస్తీ జమ చేసుకునేలా షరతు విధించగా దానికీ అంగీకరించింది. ఆ తరువాతే త్రైపాక్షిక ఒప్పందం కుదిరింది. గత నెలాఖరులోగా రుణం మంజూరు అవుతుందని ఆశించింది. అలా జరగకపోవడంతో ఈ నెల రెండో వారంలో ఢిల్లీకి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి మనోహర్లాల్ ఖట్టర్తో భేటీ అయ్యారు. హైదరాబాద్? మెట్రో రెండో దశకు అనుమతులతో పాటు ఐఆర్ఎఫ్సీతో కుదిరిన ఒప్పందం ప్రకారం రుణం విడుదలకు సహకరించాలని మనోహర్లాల్ ఖట్టర్?ని కోరారు. అయినా కూడా విడుదల కాలేదు. ఆలస్యానికి కారణాలు చెప్పడం లేదు : వచ్చిన ఆదాయాన్ని మొదట మెట్రో నిర్వహణ, ఆ తరువాత రుణ చెల్లింపులు చేసేలానే ఐఆర్ఎఫ్సీతో ఒప్పందం కుదిరిందని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. మెట్రోకు నెలవారీగా టికెట్ల ద్వారా వచ్చే రాబడి, ప్రకటనలు, అద్దెల ద్వారా వచ్చే ఆదాయాన్ని పరిగణనలోకి తీసుకుని, రుణ వాయిదాలు చెల్లించగలరనే ధీమాతోనే 6 నెలల చర్చల అనంతరం ఐఆర్ఎఫ్సీ రుణం మంజూరు చేసిందని తెలిపాయి.

## సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు బడ్జెట్కు ఆమోదం..
## రూ.317.78 కోట్లతో అభివృద్ధి పనులు




**సికింద్రాబాద్** :కంటోన్మెంట్ కార్యాలయంలో బుధవారం బోర్డు పాలకమండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్తో పాటు రాబోయే కాలంలో చేపట్టబోయే పలు ప్రతిపాదనలకు పాలకమండలి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాంతంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన ఎలివేటెడ్ కారిడార్కు కేటాయించిన రక్షణ శాఖ స్థలానికి బదులుగా, కేంద్ర ప్రభుత్వానికి చెల్లించిన రూ.303 కోట్ల నిధుల వినియోగంపై బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నిధులతో కంటోన్మెంట్ పరిధిలో జలమండలి, హెచ్ఎండీఏ సంయుక్తంగా చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధరణ, నాలాల విస్తరణ, అభివృద్ధి పనుల ప్రతిపాదనలకు బోర్డు ఆమోదముద్ర వేసింది. కంటోన్మెంట్ బోర్డు అధ్యక్షుడు బ్రిగేడియర్ ఎస్ రాజీవ్ నేతృత్వంలో జరిగిన ఈ ఉన్నత స్థాయి సమావేశంలో రాబోయే రెండేళ్లకు సంబంధించిన ఆర్థిక ప్రణాళికలను ఆమోదించారు. దీని ప్రకారం, 2026-27వ ఆర్థిక సంవత్సరానికి గాను రూ.317,78 ,13,900లతో రూపొందించిన బడ్జెట్ను, అలాగే తదుపరి ఆర్థిక సంవత్సరం 2027-28కి సంబంధించి రూ.310,32,90,400ల అంచనాలతో సిద్ధం చేసిన బడ్జెట్ ప్రతిపాదనలను పాలకమండలి ఆమోదించింది. ప్రస్తుతం ఎస్క్రో ఖాతాలో భద్రంగా ఉన్న రూ.303 కోట్ల నిధులకు, అదనంగా రానున్న మరో రూ.13 కోట్లను జత చేసి.. మొత్తం రూ.316 కోట్లతో కంటోన్మెంట్ పరిధిలోని మొత్తం 8 వార్డుల్లో విస్తృతంగా మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు చేపట్టడానికి బోర్డు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

# హైదరాబాద్కు మరో అంతర్జాతీయ సంస్థ..



**హైదరాబాద్** :డిజిటల్ మౌలిక సదుపాయాల రంగంలో క్లౌడ్ కంప్యూటింగ్, హైపర్స్కేల్, ఆర్టిఫిషియల్ ఇంటె లిజెన్స్ సాంకేతికతకు డిమాండ్ శరవేగంగా పెరుగుతోంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న ప్రముఖ దేశీయ సంస్థ క్టీశ్రీూ డేటా సెంటర్స్ లిమిటెడ్లో పెట్టుబడి పెట్టేందుకు గ్లోబల్ ఇన్వెస్టర్ కెనడా పెన్షన్ ప్లాన్ ఇన్వెస్ట్మెంట్ బోర్డ్ (ఙూ) ముందుకు వచ్చింది. మొత్తం రూ.7 వేల కోట్ల భారీ పెట్టుబడిని అందించేందుకు ఇరు సంస్థల మధ్య ఒప్పందం కుదిరినట్లు బుధవారం అధికారికంగా ప్రకటి ంచారు. భారతదేశ డిజిటల్ ప్రగతిలో ఈ ఒప్పందం అత్యంత కీలకమైన మైలురాయిగా నిలవనుందని మార్కెట్ విశ్లేషకులు భావిస్తున్నారు.ఈ వ్యూహాత్మక భాగస్వామ్యంలో భాగంగా.. సీపీపీ ఇన్వెస్ట్మెంట్స్ ఇప్పటికే రూ.4 వేల కోట్లు పెట్టుబడిగా పెట్టి క్టీశ్రీూ సంస్థలో 8.2 శాతం ఈక్విటీ వాటాను సొంతం చేసుకుంది. ఈ లావాదేవీ సమయంలో క్టీశ్రీూ కంపెనీ యొక్క ప్రీ-మనీ వాల్యుయేషన్ రికార్డు స్థాయిలో రూ.44,914 కోట్లుగా లెక్కించారు. ఈ వాటా కొనుగోలు నిధులకు అదనంగా.. మరో రూ.3 వేల కోట్ల నిధులను భారతదేశవ్యాప్తంగా అత్యాధునిక హైపర్స్కేల్ డేటా సెంటర్ క్యాంపస్లను ఉమ్మడిగా అభివృద్ధి చేయడానికి ఒక జాయింట్ వెంచర్ ఏర్పాటు కోసం వినియోగించనున్నారు. ఈ ప్రతిష్టాత్మక ఒప్పందంపై క్టీశ్రీూ వ్యవస్థాపకుడు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీధర్ పిన్నపురెడ్డి స్పందిస్తూ.. భారతదేశంలో ఏఐ ఆధారిత డిమాండ్ ఒక సరికొత్త దశకు చేరుకుందని అన్నారు. అంతర్జాతీయ హైపర్ స్కేలర్లు, క్లౌడ్ సర్వీస్ ప్రొవైడర్లు, పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థల నుంచి వస్తున్న డిమాండ్ సంకేతాలు చాలా స్పష్టంగా ఉన్నాయన్నారు. ఈ ఉమ్మడి భాగస్వామ్యం ద్వారా నిర్మించే మొదటి హైపర్స్కేల్ డేటా సెంటర్ క్యాంపస్ను నవీ ముంబైలో ఏర్పాటు చేసే అవకాశం ఉందని ఆయన వెల్లడించారు.

# కొనసాగుతున్న కేబినెట్ అనధికార భేటీ రాజకీయ పరిస్థితులపై చర్చ



**హైదరాబాద్** :వ్యవసాయరంగంలో చేపట్టాల్సిన చర్యలతో పాటు పలు కీలక అంశాలపై చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు సమావే శమయ్యారు. ధాన్యం కొనుగోళ్లు హైదరాబాద్ మెట్రో రైలు, వీబీజీ రామ్జీ పథకం అమలు విషయంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు వ్యూహాలపై సీఎం మంత్రులు సమా లోచనలు చేస్తున్నట్లు సమాచారం. తుమ్మిడి హెట్టి బ్యారేజీ ఎత్తుపై చర్చించేందుకు మహా రాష్ట్ర సీఎం నుంచి స్పందన రానందున ఎలాముందుకెళ్లాలో సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. త్వరలో ప్రారంభం కానున్న ఎస్ఐఆర్ వల్ల అర్హులైన వారి ఓట్లు తొలగి పోకుండా ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అంశాలపై చర్చించనున్నట్లు సమాచారం. వానాకాలం పంటల సాగు, విత్తనాల పంపిణీపై చర్చ : కాసేపట్లో సచివాలయంలో సీఎం రేవం త్ రెడ్డి మంత్రులతో సమావేశమయ్యారు. కేబినె ట్ సమావేశమే నిర్వహించాలని తొలుత భావించినా అధికారులు లేకుండా అనధికారి కంగా సీఎం, మంత్రులు భేటీ అయ్యారు. వానాకాలం పంటలసాగు, ఎరువులు, విత్తనాల పంపిణీ ధాన్యం కొనుగోళ్లపై ప్రధానంగా చర్చ జరిగే అవకాశం ఉంది. వ్యవసాయ కమిషన్ సిఫార్సు చేసిన ఏడు రకాల సన్న వడ్ల విత్తనాలను సాగు చేసేలా రైతులని ప్రోత్సహిం చేలా కార్యక్రమాలకు ప్రణాళిక ఖరారు చేయనున్నారు. పంటల మార్పిడి, పంటల వైవిధ్యంపై రైతుల్లో చైతన్యం కలిగించడంపై చర్చిస్తున్నారు.రైతుల సంక్షేమం కోసం చేపట్టాల్సిన వివిధ అంశాలపై మంత్రులతో సీఎం సమాలోచనలు చేస్తున్నారు. ఖరీఫ్కి అవసరమైన యూరియా, ఇతర ఎరువుల కేటాయింపుపై కేంద్రంపై ఎప్పటికప్పుడు ఒత్తిడి తెచ్చే వ్యూహాలపై చేస్తున్నారు. రామగుండం కర్మాగారంలో ఉత్పత్తయ్యే ఎరువుల్లో అధికంగా తెలంగాణకే కేటాయించేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని భావిస్తున్నారు. ఎరువుల విషయంలో రాష్ట్రంలోని అన్ని పార్టీల ఎంపీలతో సమావేశం నిర్వహించి, వాస్తవ పరిస్థితిని వివరించాలని అవసరమైతే మంత్రులు, ఎంపీల బృందం ఢిల్లీకి వెళ్లి కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని ఇటీవలే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరా వుకు సీఎం సూచించారు.తుమ్మి డిహెట్టి బ్యారేజీ ఎత్తుపై చర్చ :ధాన్యం కొనుగోళ్ల విషయంలో కేంద్రంపై ఒత్తిడి తెచ్చే అంశంపై సీఎం, మంత్రులు చర్చించనున్నట్లు తెలుస్తోంది. 52 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని కేంద్రం నిర్దేశించగా రాష్ట్ర ప్రభుత్వం సుమారు 75లక్షల మెట్రిక్ టన్నులకు పైగా రైతుల నుంచి కొనుగోలు చేసింది. రాష్ట్రం సేకరించిన ధాన్యం పూర్తిగా కేంద్రం కొనుగోలు చేయకపోతే ఈనెల 15 తర్వాత కేంద్రంతో తేల్చుకుంటామని ఇటీవల సీఎంపేర్కొన్నారు. తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తుపై చర్చించేందుకు మహారాష్ట్ర సీఎం నుంచి స్పందన రానందున ఎలా ముందుకెళ్లాలో చర్చించే అవకాశం ఉంది.వీబీజీరామ్జీ పథకంపై సీఎం, మంత్రులు చర్చలు : మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామి పథకం స్థానంలో కొత్తగా తెచ్చిన వీబీజీరామ్జీ పథకంపై సీఎం, మంత్రులు చర్చించనున్నారు. జులై 1 నుంచి కచ్చితంగా అమలు చేయాల్సిందేనని కేంద్రప్రభుత్వం ఒత్తిడి తెస్తున్నందున ఆ విషయంపై ఎలా ముందుకెళ్లాలనే అంశంపై సమాలోచనలు చేయనున్నట్లు తెలుస్తోంది. వచ్చే నెల 1 నుంచి వీబీజీ రామ్జీ పథకాన్ని అమలు చేయకపోతే 60శాతం నిధులు నిలిచిపోతాయని అధికారులు చెబుతున్నారు. వీబీజీ రామ్జీ పథకాన్ని కాంగ్రెస్ వ్యతిరేకిస్తున్నందున రాష్ట్రంలో ఏం చేయాలో నిర్ణయం తీసుకోనున్నారు. హైదరాబాద్ మెట్రో రైల్ రెండోదశకి అనుమతులు, ఐఆర్ఎఫ్సీ రుణంపై మంత్రులు చర్చించనున్నారు. కేంద్రం నుంచి అనుమతులు, రుణవిడుదల కోసం ఏం చేయాలో నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

# ఈనెల 20న పీఎం కిసాన్, ఈనెల 30న రైతు భరోసా




**హైదరాబాద్** :తెలంగాణ రైతులకు అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం ఒకేసారి గుడ్ న్యూస్ చెప్పాయి. పెట్టుబడి సాయం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ఆర్థిక సహాయం త్వరలోనే రైతుల ఖాతాల్లో జమ కానుంది. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన కింద కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం రూ.2 వేలు జమ చేయనుండగా.. రైతు భరోసా పథకం కింద తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ.6 వేలను రైతుల ఖాతాల్లో వేయనుంది. అయితే పీఎం కిసాన్ నిధులను ఈనెల 20వ తేదీన విడుదల చేయనుండగా.. రైతు భరోసా నిధులను ఈనెల 30వ తేదీన రిలీజ్ చేయనున్నారు.అయితే మొదట రైతు భరోసా నిధులను ఈనెల 26వ తేదీ నుంచి విడుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వం భావించింది. కానీ తాజాగా జరిగిన తెలంగాణ కేబినెట్ సమావేశంలో చర్చించిన తర్వాత ఈ నెల 30వ తేదీన రిలీజ్ చేయాలని నిర్ణయించారు. ఈ వానాకాలం సీజన్కు సంబంధించిన రైతు భరోసా నిధులను.. తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఇలాఖా అయిన మధిరలో ఓ భారీ బహిరంగ సభను నిర్వహించి.. రైతుల ఖాతాల్లో నగదు జమ చేయను న్నట్లు రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో నిర్వహించిన తెలంగాణ మంత్రి వర్గ అనధికార సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇదే భేటీలో హైదరాబా ద్ మెట్రో రైలు విస్తరణ, రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు, కేంద్ర ప్రభుత్వ వైఖరిపై చర్చించా రు.ఇక జూన్ 30వ తేదీన ప్రారంభించి.. వరుసగా 9 రోజుల పాటు అన్నదాతల అకౌంట్లలో రైతు భరోసా నిధులను రాష్ట్ర ప్రభుత్వం జమ చేయనుంది. ఈ రైతు భరోసా పథకం కింద.. మొత్తం 1.50 కోట్ల ఎకరాలకు రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడి సాయాన్ని అంది స్తోంది. సంవత్సరానికి ఒక ఎకరానికి రూ.12 వేల చొప్పున.. వానాకాలం, యాసంగి సీజన్కు రూ.6 వేల చొప్పున నిధులను రైతుల ఖాతాల్లో వేస్తున్న సంగతి తెలిసిందే. రాష్ట్రంలో మొత్తం 73 లక్షల మంది అన్నదాతలు ఉండగా.. దశల వారీగా వారికి పెట్టుబడి సాయాన్ని అందిస్తున్నా రు. ప్రభుత్వం కూడా పెట్టుబడి సాయం కింద నిధులను రైతుల అకౌంట్లలో వేయనుంది. ఈనెల 20వ తేదీన ప్రధాన మంత్రి కిసాన్ యోజన పథకం 23వ విడత కింద డబ్బులను అన్నదాతల ఖాతాల్లో జమ చేయనున్నారు. హుగ్లీ జిల్లా తారకేశ్వర్లో నిర్వహించనున్న కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పీఎం కిసాన్ నిధులను విడుదల చేయను న్నారు. ఒక్కో రైతు అకౌంట్లో రూ. 2 వేల చొప్పున ఏడాదికి 3 విడతల్లో కేంద్ర ప్రభుత్వం మొత్తంగా రూ.6 వేలను అందిస్తోంది.

## బొల్లా బ్రహ్మనాయుడు కస్టడీ పూర్తి..
## 'తెలియదు, గుర్తులేదు' అంటూ సమాధానం



**హైదరాబాద్, జూన్ 18:** ఫేక్ జీవో కేసులో వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు కస్టడీ పూర్తయ్యింది. బ్రహ్మనాయుడిని సైబరాబాద్ ఈవోడబ్ల్యూ అధికా రులు మూడు రోజులపాటు కస్టడీకి తీసుకొని విచారించారు. అయితే కస్టడీలో పోలీసులకు మాజీ ఎమ్మెల్యే ఏమాత్రం సహకరించనట్లు తెలు స్తోంది. ఏ ప్రశ్న అడిగినా 'తెలియదు, గుర్తులేదు' అనే సమాధానాలు చెప్పినట్లు సమా చారం. రూ.1000 కోట్ల భూమిని అక్రమంగా కొట్టేయాలని బ్రహ్మనాయుడు ప్లాన్ చేసినట్టు ఈవోడబ్ల్యూ అధికారుల విచారణలో వెల్లడైంది. భూమిని కొట్టేసేందుకు బ్రహ్మనాయుడు రూ.8 కోట్లు సమకూర్చినట్లు అధికారులు గుర్తించారు. దీనిపైనే ప్రశ్నలు వేయగా.. మాజీ ఎమ్మెల్యే సమాధానాలు దాటవేసినట్లు తెలుస్తోంది. మరికొన్ని ప్రశ్నలకు మౌనంగా ఉంటూ తనకేం తెలియదని బుకాయించే ప్రయత్నం చేసినట్లు సమాచారం. ఇప్పటికే ఐదుగురు నిందితులు కస్టడీలో వెల్లడించిన వివరాలను ఆధారంగా చేసుకొని బ్రహ్మనాయుడిని అధికారులు ప్రశ్నించారు. 'వారు చెప్పిన సమాధానాలకు నాకు ఎలాంటి సంబంధం లేదు' అని పోలీసుల ముందు బ్రహ్మనాయుడు బుకాయించే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. మూడురోజుల కస్టడీ ముగియడంతో బొల్లా బ్రహ్మనాయుడిని రంగారెడ్డి జిల్లా కోర్టుకు పోలీసులు తరలించారు.

# 500 కిలోల గంజాయి స్వాధీనం



**హైదరాబాద్:** తెలంగాణకు గంజాయి సరఫరా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాపై ఈగల్ ఫోర్స్ భారీ ఆపరేషన్ చేపట్టింది. ఈ ఆపరేషన్లో భాగంగా ఒడిశా నుంచి తరలిస్తున్న 500 కిలోల గంజాయిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఒడిశాలోని బలిమేళా నుంచి జయపూర్ వరకు దాదాపు 80 కిలోమీటర్ల మేర బొలెరో వాహనాన్ని ఈగల్ ఫోర్స్ బృందం వెంబడించింది. అడవి ప్రాంతంలో వాహనాన్ని నిలిపివేసినా డ్రైవర్ డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. అనంతరం వాహనాన్ని తనిఖీ చేయగా 115 ప్యాకెట్లలో గంజాయి లభించింది. స్వాధీనం చేసుకున్న గంజాయిలో 90 ప్యాకెట్లు 5 కిలోల చొప్పున, మరో 25 ప్యాకెట్లు 2 కిలోల చొప్పున ఉన్నట్లు గుర్తించారు. గంజాయితో పాటు బొలెరో వాహనాన్ని ఒడిశాలోని కొరాపుట్ పోలీసులకు అప్పగించారు.ఈ ఘటనపై పోలీసులు ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. స్వాధీనం చేసుకున్న వాహనం ఒడిశాలోని నబరంగ్పూర్ జిల్లాకు చెందిన అమీర్ అలీ ఖాన్ పేరుతో రిజిస్ట్రేషన్ అయినట్లు గుర్తించారు. 2024 లోనూ ఈగల్ ఫోర్స్ ఇలాంటి ఆపరేషన్ చేపట్టి రాంచీ వరకు వెంబడించి 500 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుంది. తాజాగా నిర్వహించిన హైరిస్క్ ఆపరేషన్పై ఒడిశా పోలీసులు ఈగల్ ఫోర్స్ బృందాన్ని అభినందించారు.

# శ్మశానవాటికలో వ్యభిచారం.. జీహెచ్ఎంసీ అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం



**హైదరాబాద్:** బేగంపేట పరిధిలోని ప్రకాష్ నగర్ డివిజన్లో బుధవారం కూకట్పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా స్థానిక ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. ధనియాలగుట్ట శ్మశాన వాటికను అధికారులతో కలిసి ఆయన స్వయంగా సందర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి ఈ వైకుంఠధామాన్ని మోడల్ శ్మశాన వాటికగా ఎంతో అద్భుతంగా అభివృద్ధి చేశామని ఆయన గుర్తు చేశారు. అయితే.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కనీస నిర్వహణను పూర్తిగా గాలికి వదిలేయడంతో ఇది అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిందన్నారు. స్థల పవిత్రతను కాపాడాల్సిన చోట ఇలాంటి దారుణాలు జరగడం సిగ్గుచేటని మండిపడ్డారు.ఎమ్మెల్యే పర్యటన సందర్భంగా స్థానిక ప్రజలు తమ ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. రాత్రి పగలు అనే తేడా లేకుండా శ్మశానవాటిక ఆవరణలో వ్యభిచార కార్యకలాపాలు సాగుతున్నాయని అంతేకాకుండా మందుబాబులకు ఇది ప్రధాన అడ్డాగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. కనీస నిర్వహణ, భద్రత లేకపోవడంతో తాము ఆ పరిసరాల్లో తిరగడానికే భయపడుతున్నామని వివరించారు. ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు.. అక్కడి నుంచే జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులకు ఫోన్ చేశారు. శ్మశానవాటిక దుస్థితిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. తక్షణమే ఈ సమస్యలన్నింటినీ పరిష్కరించడానికి కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. అక్కడ భద్రతను పటిష్ఠం చేయాలని అధికారులను ఆదేశించారు. ధనియాలగుట్ట పర్యటన అనంతరం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శ్యామలాల్ బిల్డింగ్ పరిధిలో ఉన్న బస్తీ దవాఖానాను సందర్శించారు. అక్కడ అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, రోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని అక్కడి సిబ్బందికి సూచించారు. ఆ తర్వాత ప్రకాష్ నగర్లో ఏర్పాటు చేసిన స్థానిక నివాసితుల సమావేశంలో అధికారులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు తమ పరిధిలోని రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు వంటి వివిధ పౌర సమస్యలపై రాసిన వినతిపత్రాలను ఎమ్మెల్యేకు సమర్పించారు. వాటన్నింటినీ వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు.పరిపాలనాపరమైన మార్పుల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే మాధవరం ప్రస్తావించారు. గతంలో హైదరాబాద్ పరిధిలో ఉన్న బేగంపేట డివిజన్ను ప్రస్తుతం మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోకి మార్చటం వల్ల స్థానిక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

TGTEL/25/A1132
జనంవార్త
ప్రతి అక్షరం.. జనం కోసం..

# విద్యారంగంలో మార్పులు కావాలి !

తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభం ఒక గొప్ప ముందడుగనే చెప్పాలి. అందరికీ విద్య అన్నది ప్రభుత్వ పరంగా చేపట్టడం ఆహ్వానించదగ్గ విషయం. విద్య,వైద్యం విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకుంటే ఓ ఐదేళ్లలో గణనీయమైన మార్పులు తీసుకుని రావచ్చు. గ్రామస్థాయి వరకు ప్రాథమిక విద్య, ప్రాథమిక వైద్యం అందితే ప్రజలకు అంతకు మించి కావాల్సింది లేదు. కులాలు, మతాల వారీగా హాస్టళ్లు, స్కూళ్ల వల్ల సమాజంలో అసమనాతలు పెరిగాయి. ఇదే విషయాన్ని పదేపదే ప్రస్తావిస్తున్న సిఎం రేవంత్ ఓ మంచి అడుగు వేశారనే చెప్పాలి. అయితే ఇదొక్కటే సరిపోదు. రేవంత్ రెడ్డి పదవీ కాలంలో రెండున్నరేళ్లు పూర్తయ్యాయి. ఇంకా రెండేళ్ల పదవీకాలం మాత్రమే ఉంది. కనీసం ఉన్న స్కూళ్లనయినా బాగుచేసి, హాస్టళ్లను స్కూళ్లకు అనుసంధానం చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టాలి. కెసిఆర్ హయాంలో కెజి టూ పిజి అని ప్రగల్భాలు పలికారు. కానీ దానిని ఏనాడు పట్టాలకు ఎక్కించలేక పోయారు. ఆనాడే చేసివుంటే పదేళ్లలతో తెలంగాణ విద్యావ్యవస్థ రూపురేఖలు మారి ఉండేవి. ఇప్పటికైనా కామన్ విద్యావిధానం తీసుకుని రావాలి. అందరికీ ఒకేచోట విద్యను తీసుకుని వస్తే ప్రైవేట్ స్కూళ్ల దోపిడీ కూడా తగ్గుంది. గ్రామాల్లో కూడా సామాన్య జనం నేటికీ అప్పులు చేసి పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపుతున్నారు. దీనిని తక్షణం నిరోధించాలి. ఈ దోపిడీని అరికట్టాలి. స్కూళ్లను అభివృద్ధి చేయడం వల్ల సమాజాంలో కులాల మధ్య అంతరాన్ని తొలగించడంతో పాటు, కుటుంబాల ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దవచ్చు. ప్రైవేట్ దోపిడీని అరికట్టవచ్చు. అలాగే ఏకీకృత విద్యకు కృషి చేయాలి. విద్యా వివక్షను రూపుమాపాలంటే కామన్ స్కూల్ విధానం వెంటనే అమలు చేయాల్సి ఉంది. తెలంగాణ పబ్లిక్ స్కూల్ కాన్సెప్ట్‌ను సిఎం తప్పనిసరిగా అమలు చేయగలిగితే అతిపెద్ద విజయం సాధించినట్లుగా చెప్పవచ్చు. అలా కాకుండా తెలంగాణ పబ్లిక్ స్కూల్, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల పేరుతో ప్రభుత్వం ఎన్ని సంస్కరణలు ప్రవేశపెట్టినా లాభం ఉండదు. ఎంతగా డబ్బులు ఖర్చు చేసినా అత్యధిక విద్యార్థులున్న ప్రైవేటు విద్యా సంస్థలను నియంత్రించకుండా, ప్రభుత్వ బడులను సంస్కరించకుండా ముందుకు సాగితే సత్ఫలితాలు సాధించలేం. ప్రభుత్వ బడికి గతంలో ఉన్న ఇమేజ్ తీసుకుని రావాలంటే ప్రైవేటుకు దీటుగా ఉన్నాయన్న భరోసా కల్పించాలి. అందుకు గట్టి కృషి చేయాలి. నాణ్యమైన ఉచిత విద్య ప్రభుత్వ బడిలో దొరుకుతుందనే గట్టి నమ్మకం మాత్రమే ప్రభుత్వ విద్యా సంస్థలలో నమోదు పెంచుతుంది. కాబట్టి పాలకులకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే గ్రామాల వారీగా ఏకీకృత కామన్ పాఠశాల వ్యవస్థకు రూపకల్పన చేయాలి. అంతేగాక ఇబ్బడి ముబ్బడిగా కనీస వసతులు లేకుండా నడుస్తున్న ప్రైవేటు విద్యా సంస్థలను నిషేధించాలి. లేదా నియంత్రణ చర్యలు చేపట్టాలి. ఇలా చేయగలిగితే సిఎం రేవంత్ ర ఎడ్డి ఆశించిన ఫలితాలు వస్తాయి. అంతరాలు లేని శాస్త్రీయ విద్య అందరికీ అందుబాటులోకి వస్తుంది. కామన్ స్కూల్ విధానం మాత్రమే ప్రజలకు ఏకైక విద్యా ప్రత్యామ్నాయంగా గుర్తించి ముందుకు సాగేందుకు తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానం దోహదపడుతుంది. గ్రామాల్లో నర్సరీ నుంచి ఇంటర్ వరకు తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లో ఒకే స్కూల్ ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలి. తెలుగు మీడియం అయినా ఆంగ్లబోధనను కూడా తప్పనిసరి చేయాలి. స్పోకెన్ ఇంగ్లీష్‌తో దీన్ని అధిగమించవచ్చు. ఇప్పుడు విద్యారంగానికి ఖర్చు చేస్తున్న నిధులతోనే ఏకీకృత విద్యను అందుబాటులోకి తీసుకుని రావచ్చు. గ్రామస్థాయి నుంచి పట్టణస్థాయి వరకు అందరి పిల్లలు ఒకే పాఠశాలలో చదువుకునే ఏకీకృత విధానం అమలు కావాలి. అక్కడే విద్యార్థులు బ్రేక్ ఫాస్ట్ మొదలు, మధ్యాహ్న భోజనం అందించాలి. ఇంటి నుంచి పిల్లలు స్కూలుకు వచ్చేలా అవసరమైతే ట్రాన్స్‌పోర్టు కూడా ఏర్పాటు చేయాలి. ఇది కుల, మత వైషమ్యాలు లేని విద్యా వ్యవస్థకు పునాది వేయగలదు. ఒక మండల కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ లాంటి స్కూల్ ఉంటే ఆ చుట్టుపక్కల విద్యార్థులంతా స్కూల్ బస్సుల్లో వచ్చి పోయేలా సౌకర్యాలు కల్పించాలి. దీనివల్ల పిల్లలు తల్లిదండ్రుల సమక్షంలోనే పెరగగలరు. హాస్టళ్లలో పడి బాల్యం కోల్పోకుండా చూడగలం. తల్లిదండ్రుల అజమాయిషీలో వారికి ఖర్చు లేకుండా అంతా ప్రభుత్వ కనుసన్నల్లో విద్యను నేర్చుకోగలరు. ఇలా కిలోమీటరు నుంచి ఐదు కిలోమీటలర్



పరిధి వరకు పిల్లలకు స్కూలును అందుబాటులోకి తీసుకుని రావడం ద్వారా సంక్షేమ హాస్టళ్ల బాధ తప్పుతుంది. ఇకపోతే ప్రత్యేక అవసరాలు గల మూగ, బధిర, అంధ బాలలకు మాత్రం ప్రత్యేకంగా పాఠశాలలను ఏర్పాటు చేసి, దానికి అనుబంధంగా మాత్రం హాస్టళ్లను కొనసాగించాలి.

మానసిక ఎదుగుదల లేని పిల్లలు ప్రత్యేక అవసరాలు గల పిల్లలుగా గుర్తించినా, వారిని తల్లిదండ్రుల ప్రత్యేక పర్యవేక్షణ కిందనే ఉంచి, పాఠశాలల వసతులను కల్పించాలి. అభివృద్ధి చెందిన అమెరికా, బ్రిటన్ లాంటి దేశాల్లో సైతం ఏకీకృత పాఠశాల వ్యవస్థ ప్రభుత్వ రంగంలోనే విస్తృతంగా అభివృద్ధి చెందింది. మన దేశంలో నియంత్రణ, నియమాలు లేకుండా విచ్చలవిడిగా ప్రైవేటు పాఠశాల వ్యవస్థను అనుమతించడం వల్ల విద్యావ్యవస్థ వెర్రితలలు వేసింది. అవసరాలకు మించి ప్రైవేటు పాఠశాలల ఏర్పాటుతో ప్రభుత్వ పాఠశాల వ్యవస్థ దెబ్బ తింటోంది.

తెలంగాణలో ఇప్పటికే నాలుగు వేల పాఠశాలలు మూతపడ్డాయని అంటున్నారు. 19లక్షల విద్యార్థులు ప్రభుత్వ విద్యాలయాల్లో చదువుతుంటే, 36లక్షల మంది విద్యార్థులు ప్రైవేటు విద్యా సంస్థలలో చదువుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. మనకు ఇంగ్లీష్ లేనిదే ముద్ద దిగదు. సామాన్యులు కూడా తమ పిల్లలు ఇంగ్లీషులో మాట్లాడాలని అనుకుంటారు. అందుకు ప్రభుత్వ స్కూళ్లలో స్పోకెన్ ఇంగ్లీష్ తప్పనిసరి చేయాలి. ఎల్‌కెజి నుంచే అది మొదలు కావాలి. మీడియం తెలుగు అయినా స్పోకెన్ ఇంగ్లీష్ ఉంటే పిల్లలు కూడా పెద్దయ్యాక బెరకు లేకుండా దూసుకు పోగలరు. ఇవన్నీ గమనించి విద్యారంగాన్ని పటిష్టం చేసే చర్యలకు అడుగులు వేస్తే విద్యారంగంలో విప్లవం సాధించగలం.

## అవినీతిపై ప్రశ్నిస్తే ఎదురుదాడులా?

- సమాధానం చెప్పకుండా తప్పించుకోలేరు
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌పై కొప్పుల ఫైర్



**కరీంనగర్,జూన్18:** ధాన్యం కొనుగోళ్లు, సంక్షేమ హాస్టళ్ల టెండర్లలో భారీ అవినీతి జరిగిందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. ఈ విషయాలపై సమాధానం చెప్పకుండా వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని మండిపడ్డారు. ధర్మపురి నియోజకవర్గంలోని ఇసుక రీచ్‌లు మాయమయ్యాయన్న అంశం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఈ మేరకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌పై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు నిజంగా ధైర్యం ఉంటే మంత్రి పదవికి రాజీనామా చేసి ప్రజల ముందుకు రావాలని సవాల్ విసిరారు. మంత్రి పదవికి రాజీనామా చేయడం అంత సులభమైన విషయం కాదని, ఎన్నో కష్టాలు పడి ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిచిన లక్ష్మణ్‌కు రాజీనామా చేసే ధైర్యమే లేదని ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలు, అవినీతి ఆరోపణలపై సమాధానాలు చెప్పలేక వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు. హరీశ్‌రావును 'దొర' అంటూ కులాన్ని ప్రస్తావిస్తూ రాజకీయాలు చేస్తున్నావా? అంటూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌పై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ హాయాంలో కరోనా లాంటి క్లిష్ట పరిస్థితుల్లో సైతం ఏనాడు ఆపలేదని గుర్తు చేశారు. రైతు భీమా ప్రీమియం గడువు పూర్తయి నాలుగు నెలలు అయిందని, రైతులు చనిపోతే ఆ కుటుంబాల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. డిస్కం పేరుతో రైతులకు విద్యుత్తు కోతను తీసుకురానున్నారని ఆరోపించారు. రిజర్వాయర్లు, మెయిన్ కెనాల్స్ పూర్తి చేసి వేల ఎకరాలకు నీరిచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వముదేనని, పిల్ల కాలువలు పూర్తి చేస్తే మరిన్ని ఎకరాలకు నీరు అందించవచ్చన్నారు. అడుగడుగునా రైతులను వేధిస్తున కాంగ్రెస్ కి ఎవరైనా ఓటు వేస్తారా అంటూ ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టి వేధిస్తున్న కాంగ్రెస్ ఓటమి అంచున ఉందన్నారు. తెలంగాణ బాగుండాలంటే బీఆర్ఎస్ మళ్లీ గెలిచి కేసిఆర్ ముఖ్యమంత్రి కావాలని ఆయన అన్నారు.

## టిఎంసికి హైకోర్టులో ఎదురుదెబ్బ



**రితబ్రత బెనర్జీ నియామకంపై సవాల్**

**మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమన్న హైకోర్టు**

**కోల్‌కతా,జూన్18:**తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) అధినేత్రి మమతా బెనర్జీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడిగా తిరుగుబాటుచేసిన ఎమ్మెల్యే రితబ్రత బెనర్జీ నియామకాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై కోల్‌కతా హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులిచ్చేందుకు నిరాకరించింది. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ కృష్ణారావు నేతృత్వంలోని ధర్మాసనం.. తదుపరి విచారణ జరిపేంత వరకు స్పీకర్ నిర్ణయం అమలులో ఉంటుందని స్పష్టం చేసింది. ఈ పిటిషన్ తదుపరి విచారణకు ముందే అఫిడవిట్ల మార్పిడిని పూర్తి చేయాలని ఇరు పక్షాలను ఆదేశించింది న్యాయస్థానం. ప్రతివాదులు మూడు వారాల్లోగా తమ వ్యతిరేక అఫిడవిట్‌ను దాఖలు చేయాలని, దానిపై మరో పక్షం వారు రెండు వారాల్లోగా స్పందించాలని గడువు విధించింది. ఈ విషయంపై తదుపరి విచారణ జులై 28కి వాయిదా వేసింది. దీంతో ఈ కేసు ఫలితం వెలువడే వరకు రితబ్రత బెనర్జీ గుర్తింపు పొందిన ప్రతిపక్ష నేతగా కొనసాగనున్నారు. కాగా.. టీఎంసీ నుంచి బహిష్కృమైన రితబ్రత బెనర్జీ.. ఆ పార్టీకి వ్యతిరేకంగా తిరుగుబాటు ఎమ్మెల్యేలకు న్యాయకత్వం వహిస్తున్నారు. దీంతో బెంగాల్ రాజకీయ సంక్షోభంలో వివాదం రాజుకుంది. తమకు 58 మంది టీఎంసీ ఎమ్మెల్యేల మద్దతుందని పేర్కొంటూ, ఆమె మేనల్లుడైన అభిషేక్ బెనర్జీకి వ్యతిరేకంగా ఓ చీలిక వర్గాన్ని ఏర్పాటు చేశారు రితబ్రత. అయితే.. తిరుగుబాటు వర్గం వాదనను అంగీకరిస్తూ రితబ్రతను ప్రతిపక్ష నాయకుడిగా ఆ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ రతీంద్ర బోస్ నియమించడంతో ఈ వివాదం మరింత ముదిరింది. స్పీకర్ నిర్ణయం అధికారికంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీని పక్కనపెట్టిందని, శాసనసభ పార్టీల గుర్తింపును నియంత్రించే రాజ్యాంగ నిబంధనల్ని ఉల్లంఘించిందని వాదిస్తూ.. దీదీ వర్గం కోల్‌కతా హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.

## వెన్నుపోటు రాజకీయాలు జగన్‌కు వెన్నతో పెట్టిన విద్య

**కులలాల మధ్య తగవులు పెఓట్టడం ఆయనకే చెల్లింది**

**హోంమంత్రి అనితపై గుడివాడ వ్యాఖ్యలు దారుణం**

**మాజీమంత్రి సోమిరెడ్డి ఘాటు విమర్శలు**

**నెల్లూరు,జూన్18:** వెన్నుపోటు పేరుతో ర్యాలీలు నిర్వహిస్తున్న జగన్ ముందుగా తన రాజకీయ చరిత్రను చూసుకోవాలని మాజీమంత్రి, టిడిపి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. మద్యనిషేధం సహా అన్ని హామీలు విస్మరించిన జగన్‌కు, కూటమి మేనిఫెస్టో గురించి మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. మతాల మధ్య చిచ్చుపెట్టే కుట్రలు పారనివ్వకపోవడంతో కులాల మధ్య తగవులు పెట్టేందుకు సిద్ధమయ్యాడని ఆరోపించారు.జగన్‌కు దమ్మూధైర్యం ఉంటే డీఎస్సీలో అక్రమాలపై ఆధారాలతో చర్చకు రావాలని లోకేశ్ చేసిన సవాల్ స్వీకరించాలన్నారు. రొయ్యల ఫీడ్ కంపెనీలకు జగన్ కులం ఆపాదించడం సిగ్గుచేటన్నారు. అనితను రాజకీయంగా ఎదుర్కోలేక వైసీపీ నీచ రాజకీయాలకు పాల్పడుతోందన్నారు. తమ ఇంట్లోనూ మహిళలు ఉన్నారనే విజ్ఞత మరిచి గొడ్డలి పార్టీ నేతలు మాట్లాడుతున్నారని అన్నారు. అమర్నాథ్ వ్యాఖ్యలపై జగన్ రాష్ట్ర మహిళలకు, హోంమంత్రికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.ఆస్తి కోసం తల్లి, చెల్లిని కూడా వెన్నుపోటు పొడిచిన ఘనుడు జగన్ అని విమర్శించారు. రాష్ట్రంలో సామాజిక సామరస్యాన్ని దెబ్బతీయడానికి కుట్రలు చేస్తున్నారని, ఏదైనా సంఘటన జరిగితే.. దానికి కులం రంగు పులిమి ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కులాల మధ్య చిచ్చు పెట్టడమనేది జగన్ డీఎన్ఏలోనే ఉందని విమర్శించారు. కుల చిచ్చులో భాగంగానే గుడివాడ అమర్నాథ్ హోం మంత్రి అనితపై దిగజారుడు వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. అనితకు గుడివాడ అమర్నాథ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దళిత మహిళ అనిత హోంమంత్రిగా ఎదగడాన్ని సహించడం లేదన్నారు. మహిళల పట్ల జగన్‌కు, గొడ్డలి పార్టీ నేతలకు ఉన్న గౌరవం ఏపాటిదో రాష్ట్ర ప్రజలందరికీ తెలిసిందని పేర్కొన్నారు. హోం మంత్రి అనితను రాజకీయంగా ఎదుర్కోలేక వ్యక్తిత్వ హననానికి పాల్పడటం దారుణమన్నారు. మహిళా నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాజకీయ విమర్శలు విధానాలపై ఉండాలి కానీ వ్యక్తిత్వ హననానికి దిగడం వైసీపీ సంస్కృతికి నిదర్శమని అన్నారు. ప్రజాసమస్యలపై మాట్లాడలేని వారు వ్యక్తిగత దూషణలతో రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారని విమర్శించారు.



TGTEL/25/A1132
జనంవార్త
ప్రతి అక్షరం.. జనం కోసం..

# ఏడాదిలో రూ.660 కోట్ల విరాళాలురూ.256 కోట్ల వడ్డీ ఆదాయం- భారీగా పెరిగిన శిర్డీ సాయిబాబా ఇన్‌కమ్

**శిర్డీ :** దేశ విదేశాల్లోని లక్షలాది మంది సాయి భ క్తుల అచంచల విశ్వాసం కారణంగా శిర్డీ సాయిబాబా సంస్థాన్ ఆర్థిక పరిస్థితి గణనీయంగా బలపడింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో సాయిబాబా సంస్థాన్ నగదు, డిజిటల్, వస్తు రూపంలో మొత్తం సుమారు రూ.660 కోట్ల విరాళాలను స్వీకరించింది. అదనంగా సంస్థాన్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు రూ.3,618 కోట్లకు చేరుకోగా, కేవలం వడ్డీ ద్వారానే రూ.256 కోట్ల ఆదాయం సమకూరింది. గత ఏడాది కాలంలో సాయిబాబా ఆశీస్సులు పొందేందుకు 3 కోట్లకు పైగా భక్తులు శిర్డీని సందర్శించారు.భక్తుల విరాళాలు, పెరుగుతున్న డిజిటల్ చెల్లింపులు, సమర్థవంతమైన ఆర్థిక నిర్వహణ కారణంగా శిర్డీ సాయిబాబా సంస్థాన్ ఆర్థిక పునాది మరింత దృఢంగా మారుతోందని ఈ గణాంకాలు సూచిస్తున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో సంస్థాన్ మొత్తం రూ.638 కోట్ల ఆర్థిక విరాళాలను పొందింది. అంతేకాకుండా సుమారు రూ.28 కోట్ల విలువైన వస్తు రూప కానుకలను అందుకుంది. సాయిబాబా సంస్థాన్ నిర్వహించే ఆస్పత్రుల కోసం భక్తులు సుమారు రూ.15కోట్లు- రూ.20 కోట్ల విలువైన అత్యాధునిక వైద్య పరికరాలను కూడా విరాళంగా ఇచ్చారుహుండీ, కౌంటర్ల ద్వారా రూ.195.24 కోట్ల ఆదాయం శిర్డీ సాయిబాబా



సంస్థాన్‌కు చేకూరింది. యూపీఐ, డెబిట్/క్రెడిట్ కార్డులు, చెక్కులు, డీడీల ద్వారా రూ.122.38 కోట్ల విరాళాలు అందాయి. సాయి బాబా విదేశీ భక్తులు రూ.4.89 కోట్ల విలువైన ఫారిన్ కరెన్సీని విరాళంగా ఇచ్చారు. దర్శనం, హారతి ప్రవేశ రుసుముల ద్వారా రూ.39.55 కోట్ల ఆదాయం సమకూరింది. డిజిటల్ లావాదేవీల పట్ల ఆసక్తి పెరుగుతుండటంతో ఆన్‌లైన్ విరాళాలలో స్థిరమైన పెరుగుదల కనిపిస్తోంది. సాయిబాబా సంస్థాన్ ఆర్థిక బలానికి ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వచ్చే వడ్డీ కీలక పాత్ర పోషిస్తోంది. 2025 ఏప్రిల్ నుంచి 2026 మార్చి వరకు ఈ సంస్థ ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వచ్చే వడ్డీ ద్వారానే రూ.256.69 కోట్ల ఆదాయాన్ని పొందింది. వివిధ జాతీయాకరించిన బ్యాంకుల్లో సంస్థాన్‌కు రూ.3,618.56 కోట్ల విలువైన ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఉన్నాయి. వార్షిక ఖర్చులు పోనూ మిగిలిన నిధులను తిరిగి ఫిక్స్‌డ్ డిపాజిట్లలో పెట్టుబడి పెట్టడం వల్ల ఈ నిధి నిరంతరం పెరుగుతూ వస్తోంది. అలాగే భక్తులు సమర్పించిన విలువైన బంగారం, వెండి నిల్వల్లో కూడా ఈ ఏడాది గణనీయమైన పెరుగుదల నమోదైంది. 2026 జూన్ 15 నాటికి సంస్థాన్ వద్ద సుమారు రూ.151.87 కోట్ల విలువైన 549.44 కిలోల బంగారం, సుమారు రూ.25.33 కోట్ల విలువైన 7,030.47 కిలోల వెండి నిల్వలు ఉన్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భక్తులు సాయి పాదాల చెంత 16 కిలోల బంగారం, 197 కిలోల వెండిని సమర్పించారు.ఈ విరాళాలు దేనికి ఖర్చు చేస్తారంటే?సాయి భక్తుల నుంచి స్వీకరించిన విరాళాలను సంస్థాన్ వివిధ సామాజిక ప్రయోజనకరమైన, ప్రజా సంక్షేమ కార్యక్రమాల కోసం వినియోగిస్తోంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో మౌలిక సదుపాయాలు, ఆస్పత్రులు, ఆరోగ్య సంరక్షణ సేవలు, ఆసియాలోనే అతిపెద్ద ఉచిత ప్రసాదాలయం నిర్వహణ, విద్యుత్ ఖర్చులు, సిబ్బంది, కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు, యాత్రికుల వసతి సౌకర్యాలు, విద్య, ఇతర ప్రజా ప్రయోజన పథకాల కోసం సంస్థ మొత్తం రూ.552.33 కోట్లు ఖర్చు చేసింది.శిర్డీ సాయినాథుడు బోధించిన అన్నదానం, సేవాభావం, మానవతా దృక్పథం వంటి విలువలను సంస్థాన్ సమర్థవంతంగా పాటిస్తోందని సాయిబాబా సంస్థాన్ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈఓ) గోరక్ష గదిల్కర్ తెలిపారు. భక్తుల నుంచి స్వీకరించిన విరాళాలను రోగుల సంరక్షణ, విద్య, యాత్రికుల వసతి, వివిధ మౌలిక సదుపాయాల కల్పన కోసం వినియోగించడం వల్ల శిర్డీ ఆధ్యాత్మిక, సామాజిక ప్రాముఖ్యం మరింత పెరుగుతోందన్నారు. కోట్ల మంది సాయి భక్తుల విశ్వాసంపై ఆధారపడి నడుస్తున్న ఈ సంస్థాన్ వార్షిక ఆర్థిక లావాదేవీలు రూ.850 కోట్లకు పైగా చేరాయని వెల్లడించారు. పెరుగుతున్న విరాళాలు, విస్తృతమైన సామాజిక సేవా కార్యక్రమాలతో సాయిబాబా సంస్థాన్ దేశంలోనే అత్యంత సమర్థవంతమైన, ప్రభావవంతమైన మతపరమైన సంస్థల్లో ఒకటిగా ఎదుగుతోందని సంతోషం వ్యక్తం చేశారు.

# కస్టోడియల్ మరణాలపై మధ్యప్రదేశ్ హైకోర్టు సంచలన తీర్పు

**ఇండోర్:** కస్టోడియల్ మరణాలపై మధ్యప్రదేశ్ హైకోర్టు సంచలన తీర్పునిచ్చింది. నిందితులను కస్టడీలో కొట్టి చంపడం పోలీసుల 'అధికారిక విధి' కాదని తేల్చి చెప్పింది. నిందితులైన పోలీసులను శిక్షించేందుకు ప్రభుత్వం నుంచి ముందస్తు అనుమతి అవసరం లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ మేరకు ఇండోర్ జిల్లా కోర్టు ఉద్యోగి పంకజ్ వైష్ణవ్ కస్టోడియల్ డెత్ కేసులో పోలీసుల పిటిషన్‌ను కొట్టివేస్తూ జస్టిస్ గజేంద్ర సింగ్ సంచలన ఆదేశాలిచ్చారు. ఈ సందర్భంగా కస్టోడియల్ మరణాలపై హైకోర్టు ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు చేసింది. కస్టోడియల్ మరణాలు సభ్య సమాజంలో అత్యంత ఘోరమైన నేరాలని మధ్యప్రదేశ్ హైకోర్టు అభిప్రాయపడింది. థర్డ్ డిగ్రీ ప్రయోగించడం, రికార్డులు ఫోర్జరీ చేయడం పోలీసుల విధి నిర్వహణ కిందికి రావని ఈ సందర్భంగా పేర్కొంది. ప్రభుత్వ ఉద్యోగుల ముందస్తు అనుమతి నిబంధన ఈ కేసులో వర్తించదని వెల్లడించింది. భోపాల్ ఎయిమ్స్ ఆస్పత్రి పోస్టుమార్టం నివేదికలో బాధితుడిపై పోలీసుల హింస నిజమేనని తేలిందని కోర్టు ప్రస్తావించింది. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే పోలీసులకు రక్షణ కవచాలు ఉండవని స్పష్టం చేసింది. విచారణకు ముందస్తు అనుమతి అవసరం లేదన్న కోర్టు తీర్పుతో నిందితులైన పోలీసులపై



విచారణకు మార్గం సుగమమైంది.ఇండోర్‌లోని జిల్లా కోర్టులో క్లాస్-×ం ఉద్యోగిగా పంకజ్ వైష్ణవ్ (24) పని చేసేవారు. 2015 డిసెంబర్‌లో ఓ స్కూటర్ దొంగతనం చేసినట్లు వైష్ణవ్‌పై ఆరోపణలు వచ్చాయి. ఈ మేరకు డిసెంబర్ 19న ఇండోర్‌లోని ఎంఐజీ పోలీస్ స్టేషన్‌కు అతన్ని తీసుకెళ్లారు. అదే రోజు రాత్రి పోలీసుల అదుపులో ఉండగానే వైష్ణవ్ ప్రాణాలు కోల్పోయాడు. విచారణ సందర్భంగా వైష్ణవ్‌ను పోలీసులు విపరీతంగా కొట్టడంతోనే మృతిచెందినట్లు ఆరోపణలు గుప్పుమన్నాయి. ఈ కేసు సంచలనం సృష్టించగా.. సీఐడీ అధికారులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఛత్తీస్‌గఢ్‌లో దారుణం.. మైనింగ్ గొడవల్లో స్థానిక నేత సజీవ దహనం

**ఛత్తీస్‌గఢ్:** ఇసుక తవ్వకాలకు సంబంధించి ఇరు వర్గాల మధ్య చెలరేగిన వివాదం దారుణ మలుపు తిరిగింది. స్థానిక నేత, జన్‌పద్ పంచాయతీ మాజీ ప్రెసిడెంట్ భరత్ సింగ్ సజీవదహనమయ్యారు. కొరియా జిల్లాలో మంగళవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ కేసులో పోలీసులు ఇప్పటికే నలుగురు నిందితులను అరెస్టు చేశారు.జాతీయ మీడియా కథనాల ప్రకారం, స్థానికంగా ఇసుక తవ్వకాల కాంట్రాక్ట్‌ను భరత్ సింగ్ దక్కించుకున్నారు. ఈ క్రమంలో మనోజ్ త్రిపాఠీ వర్గంతో భరత్ సింగ్‌కు వివాదం మొదలైంది. ఇసుక తవ్వకాల కోసం వాడే టిప్పర్ ట్రక్‌లు త్రిపాఠీ కుటుంబానికి చెందినవని స్థానికులు తెలిపారు. దీంతో, ఇసుక తరలింపు, చెల్లింపుల విషయంలో భరత్ సింగ్, త్రిపాఠీ వర్గాల మధ్య వివాదం మొదలైంది. చివరకు ఇది ఆధిపత్య పోరుగా మారినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. మంగళవారం రాత్రి ఇసుక తవ్వకాలకు సంబంధించి తలెత్తిన వివాదాన్ని పరిష్కరించేందుకు భరత్ సింగ్ నౌగెయిన్ గ్రామానికి వెళ్లారు. దీంతో, అక్కడ వివాదం చెలరేగగా



భరత్ సింగ్ ప్రయాణిస్తున్న ఫార్చూనర్ కారును కొందరు అడ్డగించారు. తప్పించుకునే వీలులేకుండా కారుకు ముందు, వెనుక లారీలను అడ్డుపెట్టారు. ఆ తరువాత కారుపై పెట్రోల్ పోసి నిప్పటించడంతో భరత్ సింగ్ సజీవదహనమ య్యారు. భరత్ సింగ్‌తో పాటు కారులో ఉన్న విరేంద్ర సింగ్, నాగేంద్ర సింగ్ కూడా కాలిన గాయాలతో కన్నుమూ శారు. ఈ ఘటనలో తీవ్ర గాయాలపాలైన మయాంక్ సింగ్ పరిస్థితి ప్రస్తుతం విషమంగా ఉంది.ఘటనపై సీబీఐతో దర్యాప్తు చేయించాలని మృతుల కుటుంబం డిమాండ్ చేసింది.

# 'మోదీ విదేశాంగ విధానానికి గట్టి ఎదురుదెబ్బ' ఇరాన్ అమెరికా డీల్‌పై కాంగ్రెస్ ఫైర్

**న్యూ ఢిల్లీ :**అమెరికా, ఇరాన్ ఒప్పందంపై సంతకాలు జరి గిన వేళ ప్రధాని మోదీ లక్ష్యంగా కాంగ్రెస్ తీవ్ర విమర్శలు చేసింది. ఇది మోదీ విదేశాంగ విధా నానికి గట్టి ఎదురుదెబ్బ అని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ విమర్శించారు. ఈ ఒప్పందంతో అంతర్జాతీయ స్థాయిలో పాకిస్థాన్ ప్రాబల్యం పెరిగిందన్నారు. అమెరికా, ఇరాన్ మధ్య కుదిరిన ఒప్పందాన్ని అధికారికంగా "ఇస్లామాబాద్ మీూఖ"గా పిలవడం పాక్ సాధించిన నూతన ప్రాంతీయ, అంతర్జాతీయ పలుకుబడికి నిదర్శమని చురకలు వేశారు.2008 ముంబయి ఉగ్రదాడి తర్వాత అప్పటి ప్రధాని మన్మోహన్ ప్రపంచ వేదికపై పాక్‌ను ఏకాకిని చేశారని జైరాం రమేశ్ గుర్తుచేశారు. కానీ ఇప్పుడు పశ్చిమాసియా భౌగోళిక, భద్రత వ్యవహారాల్లోకి పాక్ మరింత లోతుగా చొచ్చుకుపోయిందన్నారు. ఇది భారత్ భద్రతపై తీవ్ర ప్రభావం చూపుతుందని జైరాం రమేశ్ హెచ్చరించారు. ఈ ఒప్పందం




ఇజ్రాయెల్‌కు స్పష్టమైన ఓటమి అని చెప్పారు. కానీ ఇజ్రాయెల్ పట్ల మోదీ ప్రదర్శిస్తున్న అంధభక్తి వల్ల భారత్ భారీ మూల్యం చెల్లించుకుంటోందని జైరాం రమేశ్ ఆరోపించారు."ఇది ప్రధానమంత్రి మోదీ విదేశాంగ విధానానికి, శైలికీ తీవ్రమైన ఎదురుదెబ్బ. పాకిస్థాన్? ఇప్పుడు పశ్చిమ ఆసియా భౌగోళిక-రాజకీయ, భద్రతా వ్యవస్థలో మరింత లోతుగా పాతుకుపోయింది. దీనివల్ల భారతదేశానికి తీవ్రమైన, గొప్ప పరిణామాలు ఎదురవుతాయి. ఈ అవగాహన ఒప్పందం అక్షర రూపంలో, స్ఫూర్తితో నిలబడితే, అది ఒక పెద్ద ముందడుగు.కానీ ఇది ఇరుపక్షాల మధ్య అపార్థాల ఒప్పంద పత్రంగా మారే అవకాశం కూడా ఉంది. ప్రస్తుతానికి చెప్పగలిగేది ఒక్కటే, రానున్న 60 రోజులు కీలకమైనవి."- జైరాం రమేశ్?, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిఈ అవగాహన ఒప్పందం వల్ల ఇరాన్‌కు చాలా ముఖ్యమైన, ఊహించని ప్రయోజనాలు చేకూరాయని, దీని ద్వారా ఆ దేశం తన ప్రతిఘటనను, దృఢత్వాన్ని ప్రదర్శించిందని రమేశ్? అన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 28న ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌తో యుద్ధాన్ని ప్రారంభించిన అమెరికాకు ఈ ఒప్పందం ఒక తీవ్రమైన దెబ్బ అని రమేశ్? వాదించారు. అమెరికా పెట్టుకున్న లక్ష్యాలు నెరవేరలేదని కూడా ఆయన పేర్కొన్నారు. "సైనిక శక్తి పరిమితులు మరోసారి బట్టబయలయ్యాయి. ట్రంప్‌ను మోదీ బుజ్జగించడం కొనసాగించడం సిగ్గుచేటు, వాస్తవానికి దేశద్రోహం. నిన్న రాత్రి జరిగిన ట్రంప్-మోదీ ద్వైపాక్షిక సమావేశంపై విదేశాంగ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన నివేదికే దీనికి తాజా సాక్ష్యం" అని కాంగ్రెస్ నాయకుడు పేర్కొన్నారు.మరోవైపు ఇరాన్ ప్రతిదాడుల పూర్తి భారాన్ని మోసిన గల్ఫ్ సహకార మండలి (జీసీసీ) దేశాలు ఈ ఒప్పందాన్ని జాగ్రత్తగా స్వాగతించాయి. కానీ సంబంధాలను పునరాలోచిస్తాయని ఆయన అన్నారు. లెబనాన్, గాజా, ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌తో సహా ఈ ప్రాంతంలో నెతన్యాహు చర్యలకు మోదీ మాత్రమే తన మద్దతులో స్థిరంగా ఉన్నారు. ఇజ్రాయెల్ పట్ల మోదీకి ఉన్న ఈ గుడ్డి భక్తి మన దేశానికి భారీ మూల్యం చెల్లించేలా చేస్తోందని ఆయన అన్నారు.

# శిందేవర్గంలో విలీనం చేయాలని లేఖ ఇచ్చిన రెబెల్ ఎంపీలు 9 మంది ఎంపీల్లో ముగ్గురు మాత్రమే సమావేశానికి హాజరు

కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతున్నట్లుగా శివసేన ఉద్ధవ్ ఠాక్రే వర్గానికి చెందిన ఆరుగురు ఎంపీలు తిరుగుబాటు చేశారు. గురువారం ఢిల్లీలో జరిగిన శివసేన ఖదీ పార్లమెంటరీ పార్టీ సమావేశానికి 9మంది ఎంపీల్లో అరవింద్ సావంత్, అనిల్ దేశాయ్, రాజాభావూ వాజేలతో పాటు పార్టీకి చెందిన ఏకైక రాజ్యసభ ఎంపీ సంజయ్ రౌత్ మాత్రమే హాజరయ్యారు. విప్ జారీ చేసినప్పటికీ ఆరుగురు రెబెల్ ఎంపీలు నగేష్ ఆష్టికర్, సంజయ్ దేశ్‌ముఖ్, సంజయ్ జాదవ్, సంజయ్ దినపాటిల్, ఓంప్రకాష్ రాజేనింబాల్కర్, భావూసాహెబ్ వాక్‌చౌరేలు సమావేశానికి దూరంగా ఉన్నారు. వారు తమను ఏక్‌నాథ్ శిందే సారథ్యంలోని శివసేనలో విలీనం చేయాలని కోరుతూ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు ఓ లేఖ సమర్పించినట్లు సంబంధితవర్గాలు తెలిపాయి. లోక్‌సభలో తమకు వేరుగా సీట్లు కేటాయించాలని వారు లోక్‌సభ స్పీకర్ కార్యాలయానికి లేఖ పంపినట్లు తెలిసింది. సంతకాల పరిశీలన జరుగుతున్నట్లు పేర్కొన్నాయి. విలీన ప్రక్రియ పూర్తి కావటానికి



కొన్నిరోజుల సమయం పడుతుందని సంబంధితవర్గాలు పేర్కొన్నాయి. ధ్రువీకరణ కోసం కొందరు ఎంపీలు స్వయంగా హాజరు కావాల్సి ఉంటుందని స్పీకర్ కార్యాలయం భావిస్తోంది. రాబోయే రోజుల్లో అది జరుగుతుందని భావిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.ఎంపీల సభ్యత్వాన్ని రద్దు చేసే దిశగా చర్యలుమరోవైపు ఆరుగురు ఎంపీల గౌర్హాజరుపై ఖదీ సేన ఎంపీ సంజయ్ రౌత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశానికి హాజరుకాని ఎంపీల సభ్యత్వాన్ని రద్దు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించా రు. వారికి 'షో-కాజ్' నోటీసు జారీ చేయనున్నా మని తెలిపారు. పార్లమెంటరీ సమావేశం ముగిసిన తర్వాత విలేకరులతో మాట్లాడిన ఆయన, తిరుగుబాటు ఎంపీలను ద్రోహులుగా అభివర్ణించారు. పార్టీ విప్?ను ఉల్లంఘించినం దున త్వరలోనే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు."మా పార్లమెంటరీ పార్టీ కార్యాల యంలో లోక్‌సభ నేత అరవింద్ సావంత్, చీఫ్ విప్ అనిల్ దేశాయ్ గురువారం ఉదయం 11 గంటలకు ఎంపీల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో ముగ్గురు లోక్‌సభ ఎంపీలు అరవింద్ సావంత్, రాజాభావు వాజే, అనిల్ దేశాయ్ పాల్గొన్నారు. సమావేశానికి హాజరు కాని సభ్యుల చర్యను పార్టీ విప్ ఉల్లంఘనగా పరిగణిస్తున్నాము. వారు పార్టీ ఆదేశాలను పాటించలేదు, అందుకే వారిపై చర్యలు తీసుకునే ప్రక్రియ మొదలైంది. వారికి షో-కాజ్ నోటీసు జారీ చేసి వివరణ కోరతాము. అలాగే వారి సభ్యత్వాన్ని రద్దు చేసే దిశగా అడుగులు వేస్తాము. వారు బుధవారం స్పీకర్‌ను కలిసి విలీనం గురించి చర్చించారు." అని ఎంపీ సంజయ్ రౌత్ అన్నారు.షోకాజ్ నోటీస్ ఇస్తాం : పార్లమెంటరీ పక్ష నేతసమావేశానికి ఎంపీలు హాజరు కాకపోవడంపై ఆ పార్టీ పార్లమెంటరీ పక్ష నేత అరవింద్ సావంత్ స్పందించారు. "ఈ సమావేశానికి సంబంధించి 'విప్' జారీ చేసినప్పటికీ వారు ఎందుకు హాజరుకాలేదో అడుగుతాము. వారికి సమాధానం ఇవ్వడానికి ఏడు రోజుల గడువు ఇస్తాము. ఒకవేళ వారు స్పందించకపోతే, వారి అనర్హతను కోరుతూ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాస్తాము." అని శివసేన (ఖదీ) లోక్‌సభ ఫ్లోర్ లీడర్ అరవింద్ సావంత్ పేర్కొన్నారు.అంత కుముందు బుధవారమే శివసేన (ఖదీ) తన ఎంపీలకు గురువారం ఉదయం 11 గంటలకు జరిగే సమావేశానికి హాజరుకావాలని ఆదేశిస్తూ విప్ జారీ చేసింది. అయితే, షిందే వర్గం ఈ విప్ చెల్లుబాటును సవాలు చేసింది.

# డీఎంకేకు మరో షాక్ టీవీకే వైపు ఎండీఎంకే



తమిళనాడు రాజకీయాల్లో మరో కొత్త అంశం తెరపైకి వచ్చింది. డీఎంకేకు చిరకాల మిత్రపక్షమైన మరుమలార్చి ద్రవిడ మున్నేట్ర కళగం (ఎండీఎంకే) అధికార తమిళగ వెట్రి కళగం (టీవీకే)తో జట్టుకట్టనుందా అనే చర్చ ఆ రాష్ట్ర రాజకీయాల్లో జోరందుకుంది. ఎండీఎంకే ప్రధాన కార్యదర్శి వైకో.. సీఎం జోసెఫ్ విజయ్‌తో భేటీ కావడం ఈ ఊహాగానాలకు బలం చేకూరుస్తోంది. కాగా.. ఇటీవలే వైకో కుమారుడు, ఎండీఎంకే ఎంపీ దురై వైకో కూడా విజయ్‌తో సమావేశమైన సంగతి తెలిసిందే.కాగా.. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే నేతృత్వంలోని కూటమిలో ఎండీఎంకే పోటీచేసి రెండు స్థానాలను కైవసం చేసుకుంది. ఆ పార్టీ సాధారణ మండలి సమావేశం ఈ నెలాఖరులో జరగనుంది. పార్టీ భవిష్యత్తు రాజకీయ దిశగా ఆ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకునే అవకాశమున్నట్టు తెలుస్తోంది. అయితే.. టీవీకే నేతృత్వంలోని మైనారిటీ ప్రభుత్వంపై జరిగిన విశ్వాస పరీక్షలో ఎండీఎంకే తటస్థంగా వ్యవహరించింది. పార్టీలు అధికార వ్యవస్థలో భాగస్వాములయ్యాయి. మరోవైపు సీపీఐ, సీపీఎం పార్టీలు విజయ్ నేతృత్వంలోని ప్రభుత్వానికి బయట నుంచే మద్దతు తెలుపుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎండీఎంకే వైఖరి మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.

# టెలిగ్రామ్ పై కేంద్రం సంచలన ఆరోపణలు

**న్యూ ఢిల్లీ, జూన్ 18:** ప్రముఖ మెసేజింగ్ ప్లాట్ ఫామ్ టెలిగ్రామ్() చట్టవిరుద్ధ కార్యకలాపాలకు, సైబర్ నేరాలకు ప్రధాన వేదికగా మారిందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. ప్రస్తుత రోజుల్లో టెలిగ్రామ్ ఓ సరికొత్త 'డార్క్ వెబ్'లా రూపాంతరం చెందిందని, నేరస్థులు, సైబర్ మోసగాళ్లు, తీవ్రవాద గ్రూపులు చట్టం నుంచి తప్పించుకోవడానికి దీనిని విరివిగా ఉపయోగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు ఢిల్లీ హైకోర్టులో ప్రభుత్వం ఇవాళ ఓ కీలక అఫిడవిట్ దాఖలు చేసింది.లీకైన పరీక్ష పత్రాలు - ప్రశ్నార్థకమైన భవిష్యత్తు: వంటి ప్రతిష్ఠాత్మక పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీ, పంపిణీకి టెలిగ్రామ్ ఛానళ్లు వేదికగా మారాయని ప్రభుత్వం పేర్కొంది. ఇది దేశంలోని లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలో పడేస్తోందని తెలిపింది.సైబర్ నేరాలు, డేటా లీకులు: నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ డేటా ప్రకారం, టెలిగ్రామ్ వేదికగా జరుగుతున్న సైబర్ మోసాలపై ఫిర్యాదులు భారీగా పెరిగాయి. హ్యాకర్లు, సైబర్ నేరగాళ్లు దొంగిలించిన డేటాను విక్రయించడానికి, మనీ లాండరింగ్ కోసం 'మ్యూల్ బ్యాంక్ ఖాతాల'ను కొనుగోలు చేయడానికి ఈ ప్లాట్‌ఫామ్‌ను వాడుతున్నారు.

# ఇప్పట్లో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించడం సాధ్యం కాదు

పెట్రోల్, డీజిల్ ధరలపై కేంద్రమంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా-ఇరాన్ ఒప్పందంతో ముడిచమురు ధరలు తగ్గిన వెంటనే ఇంధన ధరలను తగ్గించలేమని పేర్కొన్నారు. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గినంత మాత్రాన ఇదివరకు పెంచిన ధరలను వెంటనే తగ్గించలేమని పెట్రోలియం, సహజ వాయువు శాఖ సహాయ మంత్రి సురేశ్ గోపీ తెలిపారు. హర్మూజ్ జలసంధి తెరుచుకున్నప్పటికీ ప్రస్తుతం అక్కడ నౌకల రాకపోకల రద్దీ ఎక్కువగా ఉంటు ఓందన్నారు. తక్కువధరకు లభించే ముడిచమురు భారత్‌కు వచ్చేందుకు ఇంకా సమయం పడుతుందని తెలిపారు. పలు అంశాల వల్ల ఇంధన ధరలను వెంటనే తగ్గించలేమని సురేశ్ గోపి తేల్చిచెప్పారు.



ఇటీవల ఇంధన ధరల్లో నమోదైన పెరుగుదలపై స్పందించిన సురేశ్ గోపి, లీటర్‌కు సుమారు రూ.3.94 మేర పెరుగుదల ప్రభావం మాత్రమే వినియోగదారలపై పడిందన్నారు. అయితే ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు తగ్గాయని చెప్పి వెంటనే ఆ పెరుగదలను వెనక్కి తీసుకోవడం సాధ్యం కాదని పేర్కొన్నారు. చౌకైన ముడి చమురును భారత్?కు తీసుకురా వడనాకి హర్మూజ్ జలసంధి గుండా రవాణా చేయాల్సి ఉంటుందని, ప్రస్తుతం ఆ మార్గంలో నౌకల రాకపోకలు అధికంగా ఉండటంతో పరిస్థితులు సాధారణ స్థితికి చేరేందుకు కొంత సమయం పడుతుందని వివరించారు. పశ్చిమాసియా యుద్ధ ప్రభావంపశ్చిమాసియా లో ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి కొనసాగుతున్న యుద్ధ పరిస్థితుల కారణంగా చమురు కంపెనీలు తీవ్రంగా ప్రభావితమయ్యాయని సురేష్ గోపీ తెలిపారు. పెరిగిన వ్యయభారాన్ని కొంత మేర కేంద్ర ప్రభుత్వం భరించిందని చెప్పారు. ఈ ప్రక్రియలో కేంద్ర ప్రభుత్వానికి సుమారు రూ.12 వేల కోట్ల మేర నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. అధిక ఇంధన ధరల సమయంలో రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆదాయాన్ని తగ్గించుకునేలా పన్నుల్లో తగ్గింపు చేయలేదని, అయితే కేంద్ర ప్రభుత్వం, చమురు సంస్థలు వ్యవస్థను కొనసాగించాల్సిన బాధ్యతను నిర్వర్తించాయని అన్నారు.కేరళలో ఎయిమ్స్ ఏర్పాటు అంశంపైనా సురేష్ గోపీ స్పందించారు. ఎయిమ్స్ ఏర్పాటు సాధారణ కొనుగోలు ప్రక్రియ కాదని, దీనికి నిర్దిష్ట విధానాలను అనుసరించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

జనంవార్త
TGTEL/25/A1132
ప్రతి అక్షరం.. జనం కోసం..

# 2027 వరల్డ్ కప్ రేస్ నుంచి హార్దిక్‌తోపాటు తెలుగోడు ఔట్.



ఆఫ్ఘనిస్తాన్‌తో వన్డే సిరీస్ ముందే హార్దిక్ పాండ్యా కాలి మడమ గాయంత దూరమవగా, ధర్మశాలలో జరిగిన తొలి మ్యాచ్ తర్వాత తెలుగు తేజం నితీష్ రెడ్డి కూడా క్వాడ్ ఇంజూరీ (నఖుఽ ఱఅఙబతీఎ) కారణంగా పక్కన కూర్చోవాల్సి వచ్చింది. భారత జట్టులో మ్యాచ్ విన్నర్లుగా మారిన ఈ ఇద్దరు కీలక సీమ్ బౌలింగ్ ఆల్‌రౌండర్ల కెరీర్ తరచూ గాయాల బారిన పడటం సెలక్టర్ల నిద్ర చెడగొడుతోంది. 2027 వన్డే వరల్డ్ కప్ ఆఫ్రికా ఖండంలో జరగనుంది. అక్కడి పిచ్‌లు ఫాస్ట్ బౌలింగ్‌కు ఎక్కువగా సహకరిస్తాయి కాబట్టి, జట్టులో నాణ్యమైన పేస్ ఆల్‌రౌండర్లు ఉండటం అత్యంత కీలకం. అందుకే హార్దిక్, నితీష్ జోడీకి ప్రత్యామ్నాయంగా ముగ్గురు యువ ఆటగాళ్లను సిద్ధం చేయాల్సిన సమయం వచ్చేసింది. భవిష్యత్తు ఆశాకిరణం: ముంబైకి చెందిన సూర్యాంశ్ శెడ్గే ప్రస్తుతం ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్ తరపున ఆడుతున్నాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో 175.56 స్ట్రైక్ రేట్‌తో 158 పరుగులు చేసి అందరి దృష్టిని ఆకర్షించాడు. లోయర్ ఆర్డర్‌లో వచ్చి భారీ సిక్సర్లు బాదడమే కాకుండా, మీడియం పేస్ బౌలింగ్‌తో వికెట్లు తీయగలగడం ఇతని ప్రత్యేకత. ప్రస్తుతం శ్రీలంకలో జరుగుతోన్న ట్రై-నేషన్ సిరీస్‌లో ఇండియా-ఏ తరపున సూర్యాంశ్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. కష్ట కాలంలో జట్టును ఆదుకుంటూ 48.33 సగటుతో 145 పరుగులు చేశాడు. లిస్ట్-ఏ క్రికెట్‌లో 13 మ్యాచ్‌ల్లో 249 పరుగులు, 10 వికెట్లు తీసిన ఈ యువ క్రికెటర్.. హార్దిక్ పాండ్యాకు పక్కా రీప్లేస్‌మెంట్‌గా మారే అన్ని అర్హతలూ కలిగి ఉన్నాడు1. సూర్యాంశ్ శెడ్గే - భవిష్యత్తు ఆశాకిరణం: ముంబైకి చెందిన సూర్యాంశ్ శెడ్గే ప్రస్తుతం ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్ తరపున ఆడుతున్నాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో 175.56 స్ట్రైక్ రేట్‌తో 158 పరుగులు చేసి అందరి దృష్టిని ఆకర్షించాడు. లోయర్ ఆర్డర్‌లో వచ్చి భారీ సిక్సర్లు బాదడమే కాకుండా, మీడియం పేస్ బౌలింగ్‌తో వికెట్లు తీయగలగడం ఇతని ప్రత్యేకత. ప్రస్తుతం శ్రీలంకలో జరుగుతోన్న ట్రై-నేషన్ సిరీస్‌లో ఇండియా-ఏ తరపున సూర్యాంశ్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. కష్ట కాలంలో జట్టును ఆదుకుంటూ 48.33 సగటుతో 145 పరుగులు చేశాడు. లిస్ట్-ఏ క్రికెట్‌లో 13 మ్యాచ్‌ల్లో 249 పరుగులు, 10 వికెట్లు తీసిన ఈ యువ క్రికెటర్.. హార్దిక్ పాండ్యాకు పక్కా రీప్లేస్‌మెంట్‌గా మారే అన్ని అర్హతలూ కలిగి ఉన్నాడు.2. అర్షద్ ఖాన్ -- ఎడమచేతి వాటం అస్త్రం: సెలక్టర్ల రేసులో ఉన్న మరో ఆసక్తికరమైన పేరు అర్షద్ ఖాన్. గుజరాత్ టైటాన్స్ పేసర్, కొత్త బంతితో స్వింగ్ చేయడంలో సిద్ధహస్తుడు. అంతేకాదు, బ్యాటింగ్‌లోనూ సుదీర్ఘమైన సిక్సర్లు కొట్టగల సామర్థ్యం ఇతనికి ఉంది. ఐపీఎల్ 2026 లో గుజరాత్ తరపున 209.09 స్ట్రైక్ రేట్‌తో మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడటమే కాకుండా 6 వికెట్లు పడగొట్టాడు. ప్రస్తుత శ్రీలంక ట్రై-సిరీస్‌లోనూ 3 ఇన్నింగ్స్‌ల్లో 4 వికెట్లు తీసి మంచి ఎకానమీతో రాణిస్తున్నాడు. టీమిండియా లోయర్ ఆర్డర్‌లో ఒక లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ కమ్ బౌలర్ కావాలనుకుంటే ఖాన్ బెస్ట్ ఛాయిస్ అవుతాడు.

# నెదర్లాండ్స్‌ను చిత్తు చేసిన హర్మన్ సేన



మహిళల టీ20 ప్రపంచ కప్‌లో భారత్ వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. నెదర్లాండ్స్‌ను 95 పరుగుల తేడాతో ఓడించింది. లీడ్స్‌లోని హెడింగ్లీలో మొదట బ్యాటింగ్ చేసిన భారత్, 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 209 పరుగులు చేసింది. ఇది మహిళల టీ20 ప్రపంచ కప్‌లో వారి అత్యధిక స్కోరు. దీనికి సమాధానంగా, నెదర్లాండ్స్ 17.3 ఓవర్లలో 114 పరుగులకే ఆలౌట్ అయింది. భారత్ తరపున స్మృతి మంధాన, షఫాలీ వర్మ తొలి వికెట్‌కు 115 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. మంధాన 47 బంతుల్లో 11 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 74 పరుగులు చేయగా, షఫాలీ 38 బంతుల్లో 55 పరుగులు చేసి మూడు వికెట్లు కూడా పడగొట్టింది.మహిళల టీ20 ప్రపంచకప్ చరిత్రలో అత్యధిక స్కోరు సాధించిన జట్టుగా ఇంగ్లాండ్ ఉమెన్స్ టీమ్ సరికొత్త రికార్డు సృష్టించింది. 2026 జూన్ 12న బర్మింగ్‌హామ్ వేదికగా శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లాండ్ బ్యాటర్లు లంక బౌలర్లను ముప్పుతిప్పలు పెట్టారు. నిర్ణీత 20 ఓవర్లలో కేవలం ఒకే ఒక్క వికెట్ కోల్పోయి ఏకంగా 219 పరుగుల భారీ స్కోరు సాధించారు. ఓవర్‌కి 10.95 రన్ రేట్‌తో సాగిన ఈ ఇన్నింగ్స్ ఉమెన్స్ క్రికెట్ హిస్టరీలోనే ఒక మైలురాయిగా నిలిచిపోయింది. బౌండరీల వర్షం కురిపించిన ఇంగ్లాండ్ టీమ్, ఆ మ్యాచ్‌లో ఘనవిజయం సాధించి చరిత్ర పుటల్లోకెక్కింది.
బౌలింగ్ విభాగంలో, భారత్ తరఫున శ్రీ చరణీ నాలుగు వికెట్లు తీయగా, నందిని శర్మ రెండు వికెట్లు పడగొట్టింది. నెదర్లాండ్స్ తరఫున కెప్టెన్ బబెట్ డి లీడ్ 28 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచింది.

# ఐర్లాండ్ టూర్‌కి ముందే షాకింగ్ న్యూస్



ఐర్లాండ్ పర్యటనకు భారత జట్టు సిద్ధమవుతున్న వేళ తెలుగు రాష్ట్రాల్లో ఊహించని వివాదం చెలరేగింది. టీమిండియా స్టార్ క్రికెటర్లు మహమ్మద్ సిరాజ్, తిలక్ వర్మలతో పాటు టాలీవుడ్ స్టార్ హీరోలు విజయ్ దేవంకొండ, వెంకటేష్‌లకు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (ుజూూ) షాకిచ్చింది. అనుమతి లేని లీగ్‌ను ప్రమోట్ చేస్తున్నారంటూ వీరందరికీ లీగల్ నోటీసులు జారీ చేయడం తీవ్ర సంచలనంగా మారింది.అసలేం జరిగింది? వివాదానికి కారణం ఇదే..!తెలంగాణలో ప్రతిపాదిత 'ఎ+20 లీగ్' చుట్టూ ఇప్పుడు ఈ వివాదం ముదిరింది. భారత క్రికెట్ నియంత్రణ మండలి ) నుంచి ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండానే ఈ టోర్నమెంట్‌ను నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆరోపిస్తోంది. ఈ లీగ్‌తో సంబంధాలు కలిగి ఉన్నారనే కారణంతోనే యాక్టివ్ క్రికెటర్లయిన సిరాజ్, తిలక్ వర్మతో పాటు మాజీ ఆటగాడు అంబటి రాయుడు, ప్రముఖ నటులు వెంకటేష్, విజయ్ దేవరకొండలకు టీసీఏ లీగల్ నోటీసులు పంపింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ బీసీసీఐ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలతో చేతులు కలిపి ఈ లీగ్‌ను నడిపిస్తోందని టీసీఏ గట్టిగా వాదిస్తోంది. ఇలాంటి అనధికారిక టోర్నమెంట్లను ప్రమోట్ చేయడం చట్టప్రకారం నేరమని, సెలబ్రిటీల ఎండార్స్‌మెంట్లు యువ ఆటగాళ్లను తప్పుదోవ పట్టిస్తాయని ఆందోళన వ్యక్తం చేసింది.ఐర్లాండ్ టూర్‌కు ముందే తిలక్, సిరాజ్‌లకు షాక్.ప్రస్తుతం ఈ నోటీసులు అందుకొన్న ప్రముఖులెవరూ దీనిపై అధికారికంగా స్పందించలేదు. నటులు విజయ్ దేవరకొండ, వెంకటేష్ తమ సినిమా షూటింగ్‌లతో బిజీగా ఉండగా, క్రికెటర్లు వారి వారి షెడ్యూల్స్‌లో ఉన్నారు. ఈ నెల చివర్లో జరగబోయే ఐర్లాండ్ టీ20 సిరీస్ కోసం మహమ్మద్ సిరాజ్, తిలక్ వర్మ ఎంపికయ్యారు. అయితే వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా సిరాజ్‌కు విశ్రాంతినిచ్చి ప్రసిద్ధ్ కృష్ణను జట్టులోకి తీసుకున్నారు.

# బంగారం ధరలపై బాంబ్ పేల్చే న్యూస్.. 2026 చివరి నాటికి మరో రికార్డ్..!



బంగారం ధరలు ప్రస్తుతం పడిపోతున్నాయి. ఇటీవల తులం బంగారం రూ.1.45 లక్షలకు పడిపోగా.. ప్రస్తుతం రూ.1.50 లక్షల వద్ద కొనసాగుతున్నాయి. దీంతో రానున్న రోజుల్లో ఇదే తగ్గుదల కొనసాగుతుందా..? లేదా పెరుగుతుందా? అనే చర్చ నడుస్తోంది. బంగారం ధరలు ఎలా ఉన్నాయనేది తెలుసుకునేందుకు భారతీయులు ఆసక్తి చూపిస్తూ ఉంటారు. ఏ రోజుకు ఆ రోజు ధరలు ఎలా ఉన్నాయనేది చెక్ చేసుకుంటూ ఉంటారు. ధర తగ్గినప్పుడు కొనుగోలు చేస్తామని కొంతమంది రోజువారీ ధరలపై ఒక కన్నేసి ఉంచుతారు. ఇక మరికొంతమంది ఆసక్తితో పరిశీలిస్తారు. అమెరికా-ఇరాన్ మధ్య యుద్ధం ముగియడంతో గోల్డ్ రేట్లు భవిష్యత్తులో ఎలా ఉంటాయనే చర్చ నడుస్తోంది.జేపీ మోర్గాన్ అంచనాలుఈ క్రమంలో బంగారం ధరలపై ప్రముఖ గ్లోబల్ రీసెర్చ్ సంస్థ జేపీ మోర్గాన్ అంచనాలు వెలువడ్డాయి. బంగారం ధరలు 2026 చివరి నాటికి ఔన్సుకు 6 వేల డాలర్లకు చేరుకుంటాయని తెలిపింది. ఇక 2027 నాటికి 6,300 డాలర్లకు చేరవచ్చని స్పష్టం చేసింది. ఇటీవలి ధరలు తగ్గినప్పటికీ.. ద్రవ్యోల్బణ ఆందోళనలు, భౌగోళిక రాజకీయ అనిశ్చితి, సురక్షిత ఆస్తిగా బంగారాన్ని పెట్టుబడిదారులు భావిస్తుండటం వల్ల ధరలు పెరుగుతాయని తెలిపింది. 2026 చివరి నాటికి బంగారం ధరలు కొత్త రికార్డు సృష్టిస్తాయని, నాలుగో త్రైమాసికంలో ఔన్సుకు 6000 డాలర్లకు పెరగవచ్చని, 2027 కల్లా 6300కి చేరుకునే అవకాశముందని అంచనా వేసింది. 2026, 2027 సంవత్సరాలకు బంగారం ధరల అంచనాలు ప్రస్తుత స్థాయిల కంటే ఎక్కువగానే ఉన్నాయని జేపీ మోర్గాన్ పేర్కొంది.పుంజుకున్న బంగారం ధరలుబంగారం ధరలు 2026 ప్రారంభంలో పుంజుకున్నా యి. మార్చిలో శాంతించి ఇటీవలే సంవత్సరపు కనిష్ట స్థాయికి దిగజారాయి. అయితే భౌగోళిక రాజకీయ పరిస్థితులు, ద్రవ్య విధానంపై అనిశ్చితి వంటివి బంగారం ధరలను ప్రభావితం చేస్తూనే ఉంటాయని జేపీ మోర్గాన్ తన అంచనాల్లో వెలువరించింది. బంగారం భవిష్యత్ డిమాండ్, ధరల స్థిరత్వం అనేవి భౌగోళిక రాజకీయ సంఘర్షణల పరిష్కారం, ఫెడ్ వడ్డీ రేట్ల విధానంపైనా ఆధారపడి ఉంటుందని తెలిపింది. అయితే గత కొన్నేళ్లుగా బంగారం ధరలు పెరగడానికి కారణమైన అంశాలు చాలా వరకు చెక్కుచెదరకుండా ఉన్నాయని నివేదిక పేర్కొంది. అధిక ద్రవ్యోల్బణం, కొనుగోలు శక్తి క్షీణత, అమెరికా ఆర్థిక ఒత్తిళ్లు, భౌగోళిక రాజకీయ విభజన, విధాన అనిశ్చితి వంటి ఆందోళనలు సురక్షిత ఆస్తిగా బంగారానికి ఉన్న డిమాండ్‌ను కొనసాగిస్తున్నాయని జేపీ మోర్గాన్ పేర్కొంది.

# 2 ఏళ్లకే 400 శాతం రిటర్న్స్.. ఈ మల్టీబ్యాగర్ స్టాక్ లెక్కలు చూస్తే మతిపోద్దంతే..!



షేర్ మార్కెట్‌లో తక్కువ కాలంలోనే ఇన్వెస్టర్ల భాగ్యాన్ని మార్చేసే మల్టీబ్యాగర్ స్టాక్స్ కోసం అందరూ వెతుకుతుంటారు. అలాంటి వారి కన్ను ఇప్పుడు ఒక చిన్న ఫార్మా కంపెనీ షేరుపై పడింది. కేవలం రెండేళ్లలోనే ఏకంగా 400 శాతం పైగా లాభాలను అందిస్తూ, దూసుకుపోతున్న ఆ స్మాల్ క్యాప్ స్టాక్ వివరాలు, రాబోయే కీలక పరిణామాలు ఓసారి చూద్దాం..ఇన్వెస్టర్ల రడార్‌లో సుదర్శన్ ఫార్మా ఇండస్ట్రీస్..భారతీయ స్టాక్ మార్కెట్ లో ఫార్మా రంగానికి చెందిన ఒక చిన్న షేరు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. అదే సుదర్శన్ ఫార్మా ఇండస్ట్రీస్ (నిన్నటి ట్రేడింగ్‌లో ఈ స్మాల్ క్యాప్ స్టాక్ సరికొత్త 52- వారాల రికార్డును సృష్టించి రూ. 38 స్థాయికి చేరుకుంది. అయితే, ఈరోజు మార్కెట్లో కొంత ప్రాఫిట్ బుకింగ్ జరగడం వల్ల ఈ షేరు దాదాపు 3 శాతం స్వల్పంగా క్షీణించి రూ. 37 దిగువన ట్రేడవుతోంది. అయినప్పటికీ, గత రెండేళ్లలో ఈ కంపెనీ ఇన్వెస్టర్లకు ఇచ్చిన రిటర్న్స్ చూస్తే ఎవరైనా ఆశ్చర్యపోవాల్సిందే.రిటర్న్స్ అదరహో.. ఐదేళ్లలో 500 శాతం లాభాలు..సుదర్శన్ ఫార్మా కేవలం లాంగ్ టర్మ్‌లోనే కాకుండా షార్ట్ టర్మ్‌లోనూ ఇన్వెస్టర్లకు బంపర్ ప్రాఫిట్స్ అందించింది. గడిచిన ఒక నెల రోజుల్లోనే ఈ మల్టీబ్యాగర్ స్టాక్ ) విలువ 20 శాతం పెరిగింది. అలాగే గత 3 నెలల్లో 55 శాతం, ఆరు నెలల్లో 45 శాతం మేర లాభాలను పంచింది. ఇక రెండేళ్ల క్రితం ఈ షేరులో పెట్టుబడి పెట్టిన వారికి ఏకంగా 400 శాతం బంపర్ రిటర్న్స్ వచ్చాయి. మూడేళ్ల ట్రాక్ రికార్డు చూస్తే 438 శాతం, ఐదేళ్ల కాలంలో సుమారు 500 శాతం మేర వృద్ధిని నమోదు చేసి ఇన్వెస్టర్ల నమ్మకాన్ని నిలబెట్టుకుంది. అంటే ఈ స్టాక్‌లో రూ. లక్ష పెట్టుబడి పెడితే, కేవలం రెండేళ్లలోనే 455 శాతం లాభాలు అందించింది. అంటే పెట్టుబడి మొత్తం 5.50లక్షలుగా మారింది.జూన్ 18 బోర్డు మీటింగ్‌పైనే అందరి కళ్లు..కంపెనీ జూన్ 15న ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో ఒక కీలక ప్రకటన చేసింది. జూన్ 18, 2026 న కంపెనీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ (దీఘితీఉ శీట ఱఅతీవఝశీతీం) ఒక ముఖ్యమైన సమావేశాన్ని నిర్వహిం చనున్నారు. ఈ మీటింగ్‌లో కంపెనీకి అవసరమైన అదనపు నిధుల సమీకరణ ప్రతిపాదనపై చర్చించి ఆమోదం తెలపనున్నారు. ఈ ప్లాన్ ప్రకారం ఈక్విటీ షేర్లు, వారెంట్లు, కన్వర్టిబుల్ సెక్యూరిటీలు లేదా డెట్ సెక్యూరిటీల ద్వారా నిధులను సేకరించే అవకాశం ఉంది. కంపెనీ ఇంకా ఎంత మొత్తం సేకరిస్తుంది, దాని ఖచ్చితమైన ఉద్దేశం ఏంటనేది వెల్లడించనప్పటికీ, మార్కెట్ నిపుణులు దీనిని ఈ స్టాక్‌కు ఒక పెద్ద ట్రిగర్‌గా భావిస్తున్నారు.ప్రమోటర్ల వాటా పెరుగుదల.. మార్కెట్లో సానుకూల సంకేతాలు..

# లోన్లు తీసుకునేవారికి ఆర్బీఐ సడెన్ షాక్.. అమల్లోకి రానున్న కఠిన రూల్స్..




మీ క్రెడిట్ స్కోర్ 730 కంటే తక్కువగా ఉందా..? అయితే మీకు లోన్లు రావడం ఇక కష్టం కావొచ్చు. ఈ మేరకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కఠిన నిబంధనలను అమల్లోకి తీస్కుకురానుంది. ఎక్స్‌పెక్టెడ్ క్రెడిట్ లాస్ పేరుతో కొత్త రూల్స్‌ను ఆర్బీఐ ప్రవేశపెట్టేందుకు సిద్ధమైంది. వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచిఈ కొత్త నిబంధనలను అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ కొత్త నియమాలతో 730 కంటే సిబిల్ స్కోర్ తక్కువ ఉన్న వారికి రుణాలు ఇచ్చే విషయంలో బ్యాంకులకు మరింత కఠి నిబంధనలు విధించారు. దీంతో క్రెడిట్ హిస్టరీ సరిగ్గా లేకపోయినా, తక్కువగా ఉన్నా రుణ దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యే ప్రమాదం తక్కువగా ఉంటుంది.సిబిల్ తక్కువుంటే రుణం కష్టమేఎక్స్‌పెక్టెడ్ క్రెడిట్ లాస్ (జుజూ) డైరెక్షన్-2026 ఫ్రేమ్‌వర్క్‌ను ఆర్బీఐ వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి అమల్లోకి తీసుకురానుంది. ఇది బ్యాంకింగ్ రంగంలో ఒక కీలకమైన సంస్కరణగా చెప్పవచ్చు. ఈ సంస్కరణల ప్రకారం 730 కంటే తక్కువ సిబిల్ స్కోర్ ఉన్నవారు రుణాలు పొందే విషయంలో కఠినమైన పరిశీలనను ఎదుర్కొంటారు. అధిక వడ్డీ రేట్లు, అదనపు పూచీకత్తు సమర్పించడం వంటి సమస్యలు రావొచ్చు. దేశంలోని రుణ దరఖాస్తుదారులలో 62 శాతం మంది ఈ వర్గంలో ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ప్రస్తుత వ్యవస్థ ప్రకారం బ్యాంకులు రుణ డిఫాల్ట్‌లు జరిగిన తర్వాతే స్పందిస్తున్నాయి. కొత్త నిబంధనల ప్రకారం బ్యాంకులు భవిష్యత్ డేటాను ఉపయోగించి రుణగ్రహీత రిస్క్‌ను నిరంతరం అంచనా వేస్తాయి. ఈఎంఐ ఆలస్యంగా చేయడం, అస్థిరమైన ఆదాయ సరళి, క్రెడిట్ వినియోగంలో ఆకస్మిక పెరుగుదల వంటి వాటిని పరిగణలోకి తీసుకుని పూర్తిగా రుణ దరఖాస్తులు తిరస్కరించవచ్చు.రానున్న రోజుల్లో కష్టమే
కొత్త రూల్స్ వల్ల 730 కంటే ఎక్కువ సిబిల్ స్కోర్ ఉన్న సుమారు 7 కోట్ల ప్రీమియం కస్టమర్లకు బ్యాంకులు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాయి. వీరికి బహుమతులు అందించడంతో పాటు పోటీతత్వంతో కూడిన ఆర్థిక ఉత్పత్తుల పూర్తి శ్రేణితో సేవలు అందిస్తారు. మిగతా అందరికీ రుణం అందటం కష్టంగా మారవచ్చు. అయితే సెక్యూర్డ్ క్రెడిట్ కార్డులు, స్టెప్-అప్ లోన్ ఉత్పత్తులు, సూక్ష్మ రుణ మార్గాలు వంటి వాటిని తక్కువ క్రెడిట్ స్కోర్ ఉన్నవారి కోసం అందుబాటులో ఉంచను న్నారు. ప్రటిని పరిగణలోకి తీసుకుని పూర్తిగా రుణ దరఖాస్తులు తిరస్కరించవచ్చు.రానున్న రోజుల్లో కష్టమేకొత్త రూల్స్ వల్ల 730 కరస్తుతం బ్యాంకులు సిబిల్ స్కోర్ తక్కువగా ఉన్నా తమకు నమ్మకమైన కస్టమర్‌గా ఎక్కువ కాలం పాటు కొనసాగుతుంటే రుణాలు చేస్తున్నాయి. కానీ రానున్న రోజుల్లో ఈ విధా నంలో రుణాలు పొందటం కష్టం కావొచ్చు. ఆర్బీఐ నియమాలు అందుకు అనుమతించవు.

TGTEL/25/A1132
మనవార్తకి
జనంవార్త
ప్రతి అక్షరం.. జనం కోసం..



## యువనటి ఆత్మహత్య కేసులో సంచలన ట్విస్ట్..

బాలీవుడ్ ఇండస్ట్రీలో యువ నటి సంచితా ఉగలే చిన్న వయసులోనే కన్నుమూసింది. ఇప్పుడిప్పుడే సినీరంగంలో తనదైన ముద్ర వేసుకుంటున్న సంచిత.. అనుహ్యంగా సూసైడ్ చేసుకోవడం ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. ఆమె కొన్నాళ్లుగా డిప్రెషన్‌తో బాధపడిందని.. ఇందుకు కారణంగా వైద్యుడి వద్ద చికిత్స తీసుకుంటుంది. ఇప్పుడు ఆమె మరణం తర్వాత అనేక ఆరోపణలు వస్తున్నాయి. ఇండస్ట్రీ ఒత్తిడి కారణంగానే ఆమె ఆత్మహత్య చేసుకుందని సంచిత స్నేహితులు, కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. మరికొందరు ఆమెకు అవకాశాలు రావడం లేదని కూడా అంటున్నారు. ఈ క్రమంలోనే తాజాగా ఆమెకు సంబంధించిన కొన్ని చాట్‌లు వెలుగులోకి వచ్చాయి. పోలీసు అధికారులు ఇచ్చిన సమాచారం ప్రకారం, సంచిత తన ఇంట్లో ఉన్న గదిలో ఆత్మహత్య చేసుకుంది. ఆ తర్వాత ఆమెను వెంటనే ఆసుపత్రిలో చేర్పించగా, వైద్యులు ఆ నటి మరణించినట్లు ప్రకటించారు.సంచితా ఉగలే ప్రమాదవశాత్తు మరణించినట్లు పోలీసులు కేసు నమోదు చేయగా, దర్యాప్తు అధికారులు కేసులోని అన్ని కోణాల్లోనూ విచారణ జరుపుతున్నారు. ఆమె మరణానికి గల కారణంపై ఆమె కుటుంబం తీవ్ర సందేహాలు వ్యక్తం చేసింది. ఆమె మానసిక ఒత్తిడికి గురైందని ఆ నటి తండ్రి ఆరోపించారు. ఆమె చనిపోవడానికి ముందు నిరంతరం వేధింపులకు గురైనట్లు తెలుస్తోంది. పరిశ్రమలోని కొందరు ఆమెపై ఒత్తిడి తెచ్చారు. ఆమె ఇంట్లో ఎప్పుడూ ఏదో ఒక గొడవలో ఉండేది. బయటకు అంతా బాగానే ఉన్నట్లు కనిపించినా, లోపల ఆమె పూర్తిగా కుంగిపోయింది. పరిశ్రమ ఒత్తిడి కారణంగా తమ కూతురు ఆత్మహత్య చేసుకుందని అంటున్నారు సంచిత కుటుంబసభ్యులు.సంచితా ఉగలే మరియు ఆమె సైకాలజిస్ట్ మధ్య జరిగిన వాట్సాప్ చాట్‌లు కూడా వెలుగులోకి వచ్చాయి. ఈ చాట్‌ల ప్రకారం, సంచిత తన భవిష్యత్తు గురించి ఆందోళన, భయంతో ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా, షూటింగ్ సమయంలో డైలాగ్‌లను గుర్తుంచుకోవడంలో కూడా ఆమె ఇబ్బందులు ఎదుర్కొంది. సంచిత ఒత్తిడితో జీవిస్తోందని, మునుపటిలా ప్రవర్తించలేకపోతోందని చాట్‌ల ద్వారా స్పష్టమవుతోంది. ఆమె ఈ విషయం గురించి డాక్టర్‌తో కూడా మాట్లాడింది. చికిత్స తర్వాత కూడా, ఆమె తనలో ఎలాంటి మార్పును గమనించలేదు. ధైర్యంగా ఉండమని డాక్టర్ ఆమెకు సలహా కూడా ఇచ్చారు. ప్రస్తుతం ఆమెకు సంబంధించిన వాట్సాప్ చాట్స్ స్క్రీన్ షాట్స్ వైరలవుతున్నాయి.



## రెండేళ్ల క్రితం ప్రియుడితో వివాహం..

పలు తెలుగు సినిమాల్లో నటించిన పూజా ఝావేరి గుడ్ న్యూస్ చెప్పింది. రెండేళ్ల క్రితం ప్రియుడిత కలిసి పెళ్లి పీటలెక్కిన ఈ ముద్దుగుమ్మ త్వరలోనే తల్లిగా ప్రమోషన్ పొందనుంది. ప్రస్తుతం ఆమె నిండు గర్భంతో ఉంది. ఈ శుభవార్తను స్వయంగా పూజనే సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. తన భర్తతో కలిసి బీచ్ ఒడ్డున బేబీ బంప్‌తో తీసుకున్న ఫొటలు, వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ప్రస్తుతం ఇవి నెట్టింట బాగా వైరలవుతున్నాయి. పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు ఈ ముద్దుగుమ్మకు అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతున్నారు. కాగా గుజరాత్ లోనే పుట్టి పెరిగింది పూజా ఝావేరి. అక్కడే చదువుకుంది కూడా. అయితే సినిమాలపై ఆసక్తితో సొంతూరిని వదిలేసి ముంబైకు వచ్చేసింది. ఇక 2015లో 'భమ్ భోలేనాథ్' అనే తెలుగు సినిమాతో హీరోయిన్‌గా పరిచయమైందీ అందాల తార. ఆ తర్వాత రౌడీబాయ్ విజయ్ దేవరకొండతో కలిసి 'ద్వారక', సుమంత్ అశ్విన్ 'రైట్ రైట్', రవితేజ 'టచ్ చేసి చూడు',47 డేస్, బంగారు బుల్లోడు, మాయగాడు, మిక్స్ అప్ తదితర తెలుగు సినిమాల్లో యాక్ట్ చేసింది. అందం, అభినయం పరంగా ఒకే అనిపించుకున్న ఈ ముద్దుగుమ్మ స్టార్ హీరోయిన్ రేంజ్ కు మాత్రం ఎదగలేకపోయింది. ఈ బ్యూటీ తెలుగు సినిమాల్లో కనిపించి దాదాపు రెండేళ్లు అవుతోంది. చివరిగా గతేడాది వందే భారత్ వయా యూఎస్ ఏ అనే ఓ గుజరాతీ సినిమాలో యాక్ట్ చేసింది పూజ.సినిమాల సంగతి పక్కన పెడితే.. 2024లో ఓ ఎన్నారైని పెళ్లి చేసుకుంది పూజా జవేరి. అప్పుడే తన భర్తతో కలిసి అమెరికాకు వెళ్లిపోయింది. ప్రస్తుతం న్యూయార్క్‌లోనే నివాస ముంటోందీ అందాల తార. సినిమాలకు దూరంగా ఉన్నప్పటికీ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటోందీ అందాల తార. తన భర్త, ఫ్యామిలీకి సంబంధించిన ఫొటోలను ఇన్ స్టా గ్రామ్ లో షేర్ చేస్తోంది. ఈ ఫొటోలు నెట్టింట తెగ వైరలవుతున్నాయి. నెటిజన్ల నుంచి లైక్స్ ,కామెంట్ల వర్షం కురుస్తుంటుంది.



## హీరో వడ్డే నవీన్ రీ ఎంట్రీ..

చాలా ఏళ్ల తర్వాత హీరో వడ్డే నవీన్ మళ్లీ ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ సినిమా ట్రాన్స్ ఫర్ త్రిమూర్తులు. కమల్ తేజ నార్ల తెరకెక్కించిన ఈ సినిమాల నవీన్ సరసన రాశీసింగ్ హీరోయిన్ గా నటించింది. ఇప్పటికే అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ సినిమా జూన్ 19న థియేటర్లలో విడుదల కానుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజైన పోస్టర్స్, గ్లింప్స్, ట్రైలర్ మూవీపై అంచనాలు పెంచేశాయి. ఇప్పటిదాకా రిలీజైన కంటెంట్ బట్టి చూస్తే ట్రాన్స్ ఫర్ త్రిమూర్తులు ఒక పక్కా పొలిటికల్, క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్ అని ట్రైలర్ ని బట్టి అర్థమవుతోంది. కాగా ఒకప్పుడు తెలుగులో లవర్ బాయ్ ట్యాగ్ తో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు నవీన్. త 1997లో వచ్చిన కోరుకున్న ప్రియుడు చిత్రంతో హీరోగా పరిచయమైన అతను ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించాడు. ముఖ్యంగా ప్రేమకథా చిత్రాలు, ఫ్యామిలీ ఎంటర్ టైనర్లతో ఆడియెన్స్ కు బాగా దగ్గరైపోయాడు. పెళ్లి, మనసిచ్చి చూడు, లవ్ స్టోరీ 1999, స్నేహితులు , నా హృదయంలో నిదురించే చెలీ, ప్రేమించే మనసు, మా బాలాజీ, చాలా బాగుంది, బాగున్నారా, మా ఆవిడమీదొట్టు -- మీ ఆవిడ చాలా మంచిది, చెప్పాలని ఉంది, అయోధ్య , ఆదిలక్ష్మి, నా ఊపిరి వంటి ఎన్నో మంచి సినిమాలు నవీన్ కెరీర్ లో ఉన్నాయి. అయితే 2010 తర్వాత ఆయన సినిమాలకు దూరమయ్యారు. మధ్యలో 2016లో ఆర్జీవీ తెరకెక్కించిన ఎటాక్ సినిమాలో మాత్రమే కనిపించారు. మళ్లీ ఇప్పుడు సుమారు పదేళ్ల తర్వాత సిల్వర్ స్క్రీన్ పై కనిపించనున్నరీ సీనియర్ హీరో.

## ఇది సార్ పెద్దిగాడి రేంజ్ చరిత్ర సృష్టించిన రామ్ చరణ్




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ లేటెస్ట్ బ్లాక్‌బస్టర్ 'పెద్ది' ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ వద్ద మరో భారీ మైలురాయిని అందుకుంది. 400 కోట్ల గ్రాస్ మార్క్‌ను అధిగమించి సరికొత్త రికార్డ్ సృష్టించింది. దర్శకుడు బుచ్చిబాబు సానా దర్శకత్వం వహించిన ఈ రూరల్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా వీకెండ్ మాత్రమే కాకుండా, వర్కింగ్ డేస్‌లో సైతం బలమైన కలెక్షన్లతో దూసుకుపోతోంది.రామ్ చరణ్ కెరీర్‌లో సోలో హీరోగా 400 కోట్ల క్లబ్‌లో చేరిన తొలి చిత్రం 'పెద్ది' కావడం. రెండో వారంలోనూ సినిమా అద్భుతమైన రన్ తో రామ్ చరణ్ బాక్సాఫీస్ స్టామినా ఎంత బలంగా ఉందో మరోసారి నిరూపించింది. అలాగే ప్రేక్షకులు 'పెద్ది' పాత్రతో ఎంత ఎమోషనల్ గా కనెక్ట్ అయ్యారో ఈ విజయం రుజువు చేసింది. వెంకట సతీష్ కిలారు భారీ నిర్మాణ విలువలతో నిర్మించిన ఈ చిత్రం ఇప్పటికే 2026లో అత్యధిక వసూళ్లు సాధించిన దక్షిణ భారత చిత్రంగా నిలిచింది.తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల్లోనూ ఈ సినిమా అద్భుతంగా రన్ అవుతూ ప్రపంచవ్యాప్తంగా భారీ వసూళ్లను రాబడుతోంది. ఎమోషన్స్, యాక్ గా కనెక్ట్ అయ్యారో ఈ విజయం రుజువు చేసింది. వెంకట సతీష్ కిలారు భారీ నిర్మాణ విలువలతో నిర్మించిన ఈ చిత్రం ఇప్పటికే 2026లో అత్యధిక వసూళ్లు సాధించిన దక్షిణ భారత చిత్రంగా నిలిచింది.తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల్లోనూ ఈ సినిమా అద్భుతంగా రన్ అవుతూ ప్రపంచవ్యాప్తంగా భాక్షన్, స్పోర్ట్స్ డ్రామా, పల్లెటూరి నేపథ్య కథనం వంటి అంశాల సమ్మేళనంగా తెరకెక్కిన 'పెద్ది' అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. రామ్ చరణ్ పవర్‌ఫుల్ నటనకు తోడు బుచ్చిబాబు సానా అందించిన ఎమోషనల్ కథనం ప్రేక్షకులు, విమర్శకుల ప్రశంసలను అందుకుంటోంది. ట్రేడ్ వర్గాల అంచనా ప్రకారం 'పెద్ది' విజయయాత్ర ఇంకా కొనసాగుతూ రానున్న రోజుల్లో మరిన్ని భారీ వసూళ్లతో కొత్త రికార్డులు సృష్టించనుంది.

## అదే జరిగితే ప్రభాస్ ఫ్యాన్స్‌కు ట్రిపుల్ ట్రీట్.



పాన్-ఇండియా సూపర్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు . ప్రస్తుతం ఆయన చేతిలో ఉన్నవన్నీ పెద్ద సినిమాలే. అవి కూడా భారీ బడ్జెట్ తో తెరకెక్కుతోన్న పాన్ ఇండియా చిత్రాలే. వీటి విడుదల కోసం ప్రభాస్ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే అంతా అనుకున్నట్లు జరిగితే, ప్రభాస్ 3 సినిమాలు కేవలం ఒక సంవత్సరంలోనే థియేటర్లలో విడుదల కావచ్చు. అదే జరిగితే ప్రభాస్ ఫ్యాన్స్ కు పండగేనని చెప్పుకోవచ్చు. ప్రస్తుతం ప్రభాస్ చేతిలో 'ఫౌజీ', 'స్పిరిట్' 'కల్కి 2', 'సలార్ 2' సినిమాలు ఉన్నాయి. వీటిలో మొదటగా తెరపైకి రానున్న చిత్రం హను రాఘవపూడి దర్శకత్వం వహించిన 'ఫౌజీ'. ఈ సినిమా షూటింగ్ శర వేగంగా జరగనుంది. ఎలాగైనా ఈ డిసెంబర్ నాటికి చిత్రాన్ని విడుదల చేయడానికి చిత్ర బృందం భారీ ప్రణాళికను సిద్ధం చేసినట్లు సమాచారం.'అర్జున్ రెడ్డి', 'యానిమల్' ఫేమ్ సందీప్ రెడ్డి వంగా, ప్రభాస్‌ల కాంబినేషన్‌లో వస్తున్న 'స్పిరిట్' చిత్రంపై అంచనాలు తారాస్థాయికి చేరుకున్నాయి. ఈ సినిమా ప్రీ-ప్రొడక్షన్ పనులు దాదాపుగా పూర్తి కావస్తున్నాయి, త్వరలోనే షూటింగ్ ప్రారంభం కానుంది. తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రం 2027 మార్చిలో విడుదల కావడం దాదాపు ఖాయమని తెలుస్తోది.అనసూయ కంటే ముందే జబర్దస్త్ యాంకర్‌గా మొదట నన్నే అడిగారు.. కానీ..2024లో విడుదల కానున్న, బాక్సాఫీస్ వద్ద భారీ విజయం సాధించిన 'కల్కి 2898 ఏడీ' చిత్రానికి సీక్వెల్ అయిన 'కల్కి 2' కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించిన ఈ సైన్స్ ఫిక్షన్ చిత్రం అధికారిక విడుదల తేదీ ఇంకా ప్రకటించనప్పటికీ, ఈ చిత్రం 2027 డిసెంబర్ నాటికి తెరపైకి వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ ప్రణాళికలు అనాగ్ అశ్విన్ దర్శకత్వం వహించిన ఈ సైన్స్ ఫిక్షన్ చిత్రం అధికారిక విడుదల తేదీ ఇంకా ప్రకటించనప్పటికీ,ఏకున్నట్లు సాగితే, డిసెంబర్ 2026 నుంచి డిసెంబర్ 2027 మధ్య కేవలం 12 నెలల వ్యవధిలోనే ప్రభాస్ మూడు భారీ బడ్జెట్ చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వస్తాడు. అదే జరిగితే ప్రభాస్ ఫ్యాన్స్ కు పండగేనని చెప్పుకోవచ్చు. ఒకే స్టార్ నటుడి నుంచి ఒకే సంవత్సరంలో ఇంత భారీ బడ్జెట్ చిత్రాలు రావడం చాలా అరుదని చెప్పుకోవచ్చు.

PUBLISHED AND OWNED BY DUSARI KASTURI, PRINTER B SANDHYA RANI PRINTED AT M/S.KAKATIYA PRINTERS 2-24-96/9, NEAR SRI KRISHNA PHARMA, LAXMINARAYANA NAGAR, IDA UPPAL, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500039, PUBLISHED AT H.NO. 9-875/104/3A, BAPUJI COLONY, NEAR VIJAYA HOSPITAL NAGARAM , MEDCHAL MALKAJ-GIRI, TELANGANA - 500083.,EDITOR : DUSARI RAVINDER GOUD, PRGI REGISTRATION NUMBER TGTEL/25/A1132, CELL :8522055889 MAIL ID:dusari kasturi9@gmail.com